


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 7 జూలై 2025 12 పేజీలు


## డిఫాల్ట్ రైస్‌మిల్లర్లకు
# సిఎంఆర్ ధాన్యం కేటాయింపు..?

- జిల్లాలో 38 కోట్ల విలువగల ధాన్యం బకాయిపడ్డ ఆ మిల్లర్లు
- అధికారుల ఉదాసీన వైఖరిపై పలు అనుమానాలు





సూర్య జగిత్యాల ప్రతినిధి

పౌర సరఫరాల శాఖలో కొందరు అధికారులు కంచే చేను మేసిన చందంగా వ్యవహరిస్తున్నారు. గుర్తింపు పొందిన రైస్ మిల్లులకు కష్టమ్ మిల్లింగ్ రైస్ కేటాయించి లెక్క ప్రకారం మిల్లర్లు రైస్‌ను అప్పగించేలా చర్యలు చేపట్ట వలసిన అధికారులు సిఎంఆర్ చెల్లింపుల్లో జాప్యం జరిగినా చూసి చూడనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. రెండు సీజన్లు దాటినా రైస్ అప్పగించని మిల్లర్లను డిఫాల్ట్‌గా గుర్తించి వారిపై సివిల్ సప్లై అధికారులు చట్టపరంగా చర్యలు చేపట్టవలసి ఉంటుంది. అయితే జగిత్యాల జిల్లాలో మాత్రం సిఎంఆర్ బకాయిలు ఉండి డిఫాల్ట్ లిస్టులో ఉన్న రైస్ మిల్లులకు తాజాగా సిఎంఆర్ కేటాయించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2లో

## కోరుట్ల చిన్నారిని హత్య చేసింది..
# చిన్నమ్మేనా..???

- కుటుంబ కలహాలే హత్యకు కారణమా...??
- పోలీసుల అదుపులో అనుమానితురాలు
- విచారణ చేస్తున్న పోలీసులు

2లో

సూర్య కోరుట్ల టౌన్





## శ్యామాప్రసాద్ ఆశయాలను
# అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో



## ఇమామ్ హుస్సేన్ స్ఫూర్తి..
# మొహర్రం వేడుకలు

ఘనంగా మొహర్రం వేడుకలు

సూర్య, వీణవంక 2లో





## సుల్తానాబాద్ గోశాల
# వెనుక మతలబేంటి..?

- గోశాల పేరిట నయా దందా..?
- వెలుగులోకి వస్తున్న అక్రమాలు
- నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్

సూర్య- సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండల కేంద్రం లోని మార్కండేయ కాలనీ లోగల సర్వే నెంబర్ 779లో దాదాపు ఎకరం ప్రభుత్వ భూమి లో ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీ ధర్మశాస్త్ర గోశాల పేరిట నిర్వహిస్తున్న గోశాల లో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి..సుల్తానాబాద్ పట్టణంలో శ్రీ ధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ పేరిట నెల కొల్పిన గోశాల లో పోలీసులు పట్టుకున్న ఎద్దులను అమ్ముకుంటున్నారని (మిగతా 8లో)





# డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు సిఎంఆర్ దాన్యం కేటాయింపు....?

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సిఎంఆర్ చెల్లించకుండా డిఫాల్ట్ లిస్టులో ఉన్న మిల్లులలో సుమారు 14 రైస్ మిల్లులకు తాజాగా సిఎంఆర్ కేటాయించినట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మిల్లులు 2023-24 లో 12735.130 మెట్రిక్ టన్నులకు రూ. 32.88 కోట్లు, 2024-25 సంవత్సరంలో 2192.240 మెట్రిక్ టన్నుల దాన్యానికి రూ. 6.04 కోట్లు మొత్తం 14927.370 మెట్రిక్ టన్నుల దాన్యానికి రూ 38.92 కోట్లు బకాయి ఉన్నట్టు తెలిసింది. ఇందులో అత్యధికంగా కథలాపూర్ మండల పరిధిలోని ఓ రైస్ మిల్ 2019.440 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రూ 5.21 కోట్ల రూపాయల విలువ గల రైస్ అప్పగించవలసి ఉంది. ఈ బకాయిలు 2023-24 సంవత్సరానికి చెందినవి కాగా అప్పటి నుండి ఈ రైస్ మిల్లు నుండి సిఎంఆర్ పెండింగ్ లేకుండా చూడటంలో అధికారులు విఫలం కావడం వెనక మర్మమేమిటో అని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**- క్వార్టర్లీ ఫిజికల్ వెరిఫికేషన్ నివేదికలో బకాయిల వివరాల వెల్లడి**

సిఎంఆర్ కేటాయించిన రైస్ మిల్లుల్లో ఎఫ్ సి ఐ, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా క్వార్టర్లీ ఫిజికల్ వెరిఫికేషన్ చేస్తుంటారు. ఇందులో రైస్ మిల్లర్లకు మిల్లుల వారీగా కేటాయించిన సిఎంఆర్, మిల్లర్లు అప్పగించిన రైస్ లెక్కలను తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పిస్తుంటారు. రెండు సీజన్ల కంటే ఎక్కువ సిఎంఆర్ బకాయి ఉన్న మిల్లులకు సిఎంఆర్ నిలిపివేసి, వారి వద్ద నుండి మొత్తం రైస్ చెల్లించేలా అధికారులు చర్యలు చేపట్టాలి. కాని జిల్లాలో సివిల్ సప్లై అధికారులు సిఎంఆర్ బకాయిలు ఉన్న మిల్లులకే మళ్ళీ సిఎంఆర్ కేటాయించడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా అధికారులు సిఎంఆర్ బకాయిలు ఉన్న రైస్ మిల్లర్లపై తగు చర్యలు తీసుకుని వారు రైస్ అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### సిఎంఆర్ చెల్లింపుకు గడువు ఉంది

**- జితేంద్ర ప్రసాద్, సివిల్ సప్లై మేనేజర్**

జిల్లాలో రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ చెల్లింపుకు ఈ నెల 27 వరకు గడువు ఉంది. ఈ లోగా డిఫాల్ట్ మిల్లుల నుండి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. గడువులోగా సిఎంఆర్ బకాయిలు చెల్లించకపోతే మిల్లు యాజమాన్యంపై చట్టారీత్యా చర్యలు తీసుకుంటాం.

# ఇమామ్ హుస్సేన్ స్ఫూర్తి.... మొహర్రం వేడుకలు

**సూర్య, వీణవంక**

మొహర్రం పండుగను అత్యంత పవిత్రంగా ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో వీణవంక మండల ప్రజలు జరుపుకుంటారని, వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోనే కాక వివిధ గ్రామాలలో ప్రతి ఏటా ఘనంగా జరుగుతుందని మొహర్రం కమిటి మెంబర్స్ తెలిపారు. త్యాగాలకు ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గత పది రోజులుగా గ్రామాల్లోని మస్జీదు, చావిడిల్లో నెలకొల్పిన పీర్లను గ్రామాల్లోని పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా కమిటి మెంబర్స్ మాట్లాడుతూ మొహర్రం పండుగను తెలుగు ప్రాంతాల్లో పీర్ల పండుగ అంటారు. షియా తెగ వాళ్ళు ఈ పండుగను పాటిస్తారు. దైవప్రవక్త ముహమ్మద్ గారి మనమళ్ళు హసన్, హుస్సేన్ ల వీరోచిత ప్రాణత్యాగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ పీరుల్ని ఊరేగిస్తారు. రక్తం కారేలా ఒళ్ళు కోసుకుంటారు. కొరడాలతో కొట్టుకుంటారు. నిప్పుల గుండం తొక్కుతారు. పీరుల్ని పీర్లచావడిలో ఉంచుతారు. ఇందులో హిందువులు కూడా ఎక్కువగా పాల్గొంటారు. ఇస్లాంలో ఇలాంటి హేతువులేని విషయాలను మూలం చేసుకునే పండుగలకు స్థానం ఇవ్వరు కాబట్టి ఈ పీర్ల పండుగకు వ్యతిరేకంగా ఫత్వాలు ఉన్నాయి. అందుకే ఈ విషయం నిషిద్ధం అని తెలిసే కొద్దీ ఈ పండుగను ఆచరించే ముస్లిముల సంఖ్య తగ్గుతోంది. " ఊదు వేయందే పీరు లేవదు " ఊదు అంటే సాంబ్రాణి పొగ, పీరమ్మ, పీరుసాయిబు అనే పేర్లు తెలుగునాట ప్రసిద్ధి.

### - పీర్ల పండుగ చరిత్ర....

మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఇది అరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెల. ప్రాచీన కాలంలో అరబ్బులు (అరేబియాలోని యూదులు, క్రైస్తవులతో సహా) ఈ క్యాలెండర్ ను వాడేవారు. ప్రాచీనకాలంలో ఆషూరా దినం, అనగా మొహర్రం యొక్క పదవ తేదీని, అనేక సాంప్రదాయక గుర్తుల కనుగుణంగా పర్వముగాను పండుగగానూ జరుపుకునేవారు. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం, మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం ' మొహరం'. ఈ పేరు వినగానే పీర్లు, నిప్పుల గుండాలు, గుండెలు బాదుకుంటూ ' మాతం ' చదవటాలు గుర్తుకొస్తాయి. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కాని, ఎంత మాత్రం పర్వదినాలు కావు. సా.శ. 632లో మహమ్మద్ ప్రవక్త (స) పరమపదించారు. ప్రజలు ప్రజాస్వామ్య రీతిలో తమ ప్రతినిధుల్ని ఖలీఫాలను ఎన్నుకోవాలి. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ అలీ ఈ విధంగా ఎన్నికైన ఖలీఫాలే. ఇమామ్ హసన్, ఇమామ్ హుసైన్ - ఇరువురు దైవ ప్రవక్త మహమ్మద్ (స) మనవలు. హజ్రత్ అలీ తనయులు. హజ్రత్ అలీ తరువాత ప్రజలు ఇమామ్ హసన్‌ను ప్రతినిధిగా ఎన్నుకొన్నారు. అప్పుడు సిరియా ప్రాంత గవర్నర్ మావియా. అతనిలో అధికార దాహం పెరిగింది. కత్తితో రాజ్యాన్ని హస్తగతం చేసుకోవాలని కుట్ర పన్నాడు. యుద్ధం ప్రకటించి ఇమామ్ హసన్‌ను గద్దెదించాలనుకొన్నాడు. యుద్ధంలో పాల్గొంటే అమాయక సోదర ప్రజలు ప్రాణాలు కోల్పోతారనే బాధాతప్త హృదయంతో రణ నివారణ కోసం ఇమామ్ హసన్ ప్రజలు తనకు కట్టబెట్టిన పదవిని త్యజించారు. మావియా కుట్ర ఫలించింది. అయితే కొద్ది వ్యవధిలోనే హసన్ విషప్రయోగానికి గురై హతులయ్యారు. నిరంకుశంగా మావియా తన కుమారుడు యజీద్‌ను రాజ్యాధికారిగా అనంతరం నియమించాడు. ఇస్లామీయ ధర్మశాస్త్రాన్ననుసరించి సంప్రతింపులే సమస్యల విమోచనకు మార్గాలు. చర్చల కోసం ఇమామ్ హుసైన్ రాజధాని కుఫాకు బయల్దేరారు. యజీద్‌కు విషయం తెలిసింది. పాషాణ హృదయుడైన అతడు ఇమామ్ హుసైన్‌ను మార్గం మధ్యలో అడ్డుకొని లొంగదీసుకోవడానికి సైన్యాన్ని పంపాడు. ఇమామ్ పరివారాన్ని కర్బలా అనే చోట అడ్డగించి యజీద్‌ను రాజుగా అంగీకరించమని సైన్యాధిపతి హెచ్చరించాడు లేదా యుద్ధానికి సిద్ధపడమన్నాడు. మిత్రులు, కుటుంబ సభ్యులు, స్త్రీలు, పిల్లలు కలసి మొత్తం 72 మంది ఇమామ్ హుసైన్ వెంట ఉన్నారు. పది రోజులు యుద్ధం జరిగింది. ఇమామ్ హుసైన్ పరివారం స్వల్పమైనా వీరోచితంగా పోరాడి అశువులు బాసింది. పదోరోజు హుసైన్ ఒక్కరే మిగిలారు. శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ కోసం శత్రువునడిగి కొన్ని నిమిషాలు అనుమతి పొందారు. ప్రార్థనలో నిమగ్నమై ఉండగా శత్రువులు భీరువులై ఇమామ్ హుసైన్‌ను వెన్నుపోటు పొడిచి సంహరించారు. మొహర్రం పది రోజులు విషాద దినాలు. తెలుగు ప్రాంతాల్లో, మరీ ముఖ్యంగా నిజాం పాలిత ప్రాంతాల్లో మొహర్రం పండుగను ముస్లిములే కాక అన్ని వర్గాల ప్రజలూ జరుపుకోవడం వందలాది ఏళ్ళుగా సాగుతోంది.

యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య 1830 జూన్ 29న నిజాం పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైన మొహర్రం పండుగను తాను రచించిన కాశీయాత్ర చరిత్రలో అభివర్ణించారు. ఆయన హైదరాబాద్ ప్రాంతంలో జరిగిన మొహర్రం పండుగ వైభవాన్ని ఇలా వర్ణించారు. షహరు(హైదరాబాదు)కు కంచికి గరుడసేవ ముఖ్యమైనట్టుగా ఆ మొహర్రం పండుగ ప్రబలమైన యుత్సవము. ఆ యుత్సవ కాలములో పరమాత్ముని చైతన్యము ఆ షహరులో నెక్కువగా ప్రకాశించుటచేత అనేక వేలమంది యితర మతస్థులుగా నుండేవారు కూడా షహరుకువచ్చి ఆ తొమ్మిదో దినము మొదలు ఆఖరువరకు నుంచున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటి గౌరవ అధ్యక్షులు మహబూబ్ అలీ, అధ్యక్షులు రజాక్, ఉపాధ్యక్షులు అమర్, సభ్యులు హాజీమియా, బందేఆలీ, రోషనలి, సర్వర్, పోచయ్య, ఆరిఫ్, హుస్సేన్ అలీ, ఇమ్రాన్, అన్వర్, రహీం రాజు, చోటుమియా, అప్పు, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.







# శ్యామాప్రసాద్ ఆశయాలను అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో ఘన నివాళి అర్పించారు. ఆయనతో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నరేంద్రమోదీ ప్రభుత్వం సజీవంగా అమలు చేస్తోందని తెలిపారు. 370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాలు ముఖర్జీ కలల సాకారమేనని వివరించారు. "మధ్యదలారీ వ్యవస్థ లేకుండా లబ్ధిదారులకు నేరుగా సంక్షేమం అందించే పాలన నరేంద్రమోదీదే. దేశ విభజన సమయంలో ఎదురైన సమస్యల పరిష్కారానికి పౌరసత్వ సవరణ బిల్లు తీసుకొచ్చిన ప్రధాని కూడా మోదీయే" అని చెప్పారు. ముఖర్జీ దేశ భక్తికి, త్యాగానికి చిహ్నంగా నిలిచారని, కాశ్మీర్ కోసం పోరాడి జీవితం అర్పించిన వీరుడని కొనియాడారు. నాటి ప్రభుత్వ నిర్లక్ష్యం, అక్రమ నిర్బంధమే ఆయన మరణానికి కారణమైందని ఆరోపించారు. దేశం కోసం పార్టీ కాదు, దేశమే ప్రధానం" అనే సందేశాన్ని ముఖర్జీ ఇచ్చారని, ఆయన ఆశయాలే ఈ రోజున దేశ పాలనలో ప్రతిఫలిస్తున్నాయని బండి సంజయ్ స్పష్టంచేశారు.

# కోరుట్ల చిన్నారిని హత్య చేసింది.. చిన్నమ్మేనా..???

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలో సంచలనం సృష్టించిన చిన్నారి హత్య కేసులో నిందితురాలు సొంత చిన్నమనే అని అనుమానాలు కలుగుతున్నాయి. కుటుంబ కలహాలే హత్యకు కారణం అయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అనుమానితురాలని పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం ఆదర్శ నగర్ కు చెందిన ఆకుల రామ్, నవీన దంపతులకు కొడుకు వేదాన్స్, కూతురు హితిక్ష(5) ఉన్నారు. కాగా హితిక్ష శనివారం సాయంత్రం స్కూల్ నుండి వచ్చిన తరువాత పెద్దపులి వేశాదారులను చూడానికి బయటకు వచ్చింది. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. పాప కనబడకపోవడంతో స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. తమ ఇంటి పక్కనే గల స్నానాలా గదిలో రక్తపు మడుగులో హితిక్ష మృతి చెంది ఉండడాన్ని గమనించారు. దీంతో హితిక్ష మృతదేహాన్ని పట్టణంలోని ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. కాగా హితిక్ష మృతి పట్ల పోలీసులు విచారణను ముమ్మరం చేశారు. మృతురాలి ఇంటి పరిసర ప్రాంతాల్లోని సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నారు. చిన్నారి మృతిపట్ల హితిక్ష చిన్నమ్మ మమతతో పాటు అనుమానితులను స్టేషన్ కు ఆదివారం పిలిచి విచారిస్తున్నారు. స్వగ్రామం చేరిన మృతురాలి తాత,తండ్రి ...... ఆదర్శ నగర్ ప్రాంతానికి చెందిన ఆకుల హితిక్ష మృతి చెందడంతో ఉపాధి నిమిత్తం సౌదీలో ఉంటున్న హితిక్ష తండ్రి రామ్,తాత మదన్ లు కోరుట్లకు వేర్వేరు సమయంలో ఆదివారం చేరుకున్నారు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. అనంతరం హితిక్ష అంతిమయాత్రను చేపట్టారు.

### నిందితులను కఠినంగా శిక్షించాలి.....

ఆకుల హితిక్ష అనుమానస్పద స్థితిలో మృతి చెందడంతో, మృతికి కారకులైన వారిని పోలీసులు కఠినగా శిక్షించాలని మృతురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.

# కనగర్తిలో ఒకరికి డెంగ్యూ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఒకరికి డెంగ్యూ పాజిటివ్ వచ్చింది. గ్రామానికి చెందిన లింగంపల్లి లక్ష్మి గత ఐదు రోజుల నుండి జ్వరంతో బాధపడుతుంది. ఈ నెల 4న వేములవాడలోని ప్రైవేట్ హాస్పిటల్లో పరీక్షలు చేయించుకోగా డెంగ్యూ పాజిటివ్ వచ్చింది. దీంతో సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కు వెళ్లి చికిత్స చేయించుకుంటున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై పటిష్ట చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువని సంబంధిత అధికారులు దోమలు నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి వైద్య బృందం గ్రామంలో జ్వర పరీక్షలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
సోమవారం 7 జూలై 2025



# పవర్ లూమ్ కార్మికులకు రుణమాఫీ వర్తింప చేయాలి

**-పవర్ లూమ్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంతం రవి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కార్మికులతో పాటు పవర్ లూమ్ కార్మికులకు కూడా రుణమాఫీ వర్తింపచేయాలని పవర్ లూమ్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంతం రవి డిమాండ్ చేశారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని కార్మిక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో పంతం రవి మాట్లాడుతూ, గత ప్రభుత్వ తప్పుల వల్ల ఉపాధి లేక సిరిసిల్ల పట్టణంలోని పవర్లూమ్ కార్మికులు అప్పుల పాలయ్యారని అన్నారు.



పవర్లూమ్ కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పథకాన్ని స్వాగతిస్తున్నామని ఆయన వెల్లడించారు.ఇటీవల రాష్ట్రంలోని చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని,ఈ పథకాన్ని పవర్లూం కార్మికులకు కూడా వర్తింపచేయాలని పంతం రవి కోరారు. పవర్లూం కార్మికులకు రెండు లక్షల రూపాయల వరకు వ్యక్తిగత రుణాల మాఫీ చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అజ్జవేణు, సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, రాయమల్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వెలుగు జాతీయ పురస్కారానికి ఎంపిక

**- బొంగు మల్లేషం యాదవ్, చేపూరి సంతోష్ చారిలకు తెలుగు వెలుగు మహానంది పురస్కారం**

**- ఈనెల 12న హైదరాబాద్ లో అవార్డుల ప్రధానం**

**సూర్య గంభీరావుపేట**


సేంద్రీయ వ్యవసాయ రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు, గత ఐదు సంవత్సరాలుగా ఆధునిక పద్ధతులతో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయ రంగంలో రాణిస్తున్నందుకు, గంభీరావుపేట మండలం నర్మాలకు చెందిన బొంగు మల్లేశం యాదవ్, మండల కేంద్రానికి చెందిన వడ్రంగి శిల్పకలా సేవారంగంలో రానిస్తున్న చేపూరి సంతోష్ కుమార్ చారి లు తెలుగు వెలుగు జాతీయ మహానంది పురస్కారానికి ఎంపికయ్యారు.తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ



వీరిద్దరికీ పురస్కారం అందజేయనున్నట్లు ప్రకటించింది. కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 12న హైదరాబాద్ త్యాగరాయ గాన సభ వేదికలో పురస్కారం ప్రధానం చేయనున్నారు. బొంగు మల్లేశం యాదవ్ గత ఐదు సంవత్సరాల నుండి సేంద్రీయ పద్ధతిలో పలు రకాల కూరగాయల సాగు, హైడేన్సిటీ పద్ధతిలో తైవాన్ జామ తోట సాగుచేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. వడ్రంగి శిల్పి చేపూరి సంతోష్ కుమార్ చారి తన కళ నైపుణ్యంతో మహనీ యుల చిత్రాలు చెక్కడంలో దిట్ట. అంబేద్కర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రాలను చెక్కి ప్రశంసలు పొందారు. ఇరువురు మహానంది పురస్కారానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## దేశాభివృద్ధికోసం పని చేసిన డా. శ్యామప్రసాద్ ముఖర్జీ

**సూర్య.ఇల్లంతకుంట.**



స్వతంత్రానికి ముందు, స్వతంత్రం వచ్చాక దేశాభివృద్ధి కోసం డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ పని చేశాడని మండల బిజెపి అధ్యక్షులు భూమళ్ల అనీల్ కుమార్ కొనియాడారు. ఆదివారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు భూమళ్ళ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకను జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్వతంత్రానికి ముందు స్వతంత్రానికి తర్వాత దేశం కోసం పనిచేశారన్నారు.ఆయన స్వదేశీ అభిమానంతో మాతృభాషలో ఎంఏ పూర్తి చేశారని అన్నారు.అతి పిన్న వయసులో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ గా చేశారని అన్నారు. ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బెంగాలీ ప్రభుత్వంలో మంత్రిగా మరియు స్వాతంత్రం తర్వాత నెహ్రూ ప్రభుత్వంలో పారిశ్రామిక మంత్రిగా చేశారన్నారు. దేశ విభజన కాలంలోని హిందూ వ్యతిరేక విధానాలు మరియు కాంగ్రెస్ కాశ్మీర్లో ప్రవేశపెట్టిన 370 ఆర్టికల్ వంటి అనేక విధానాలతో విభేదించి మంత్రివర్గం నుంచి బయటకు వచ్చారని అన్నారు. ఆ తదుపరి జనసంఘ స్థాపన కాశ్మీర్లో 370 ఆర్టికల్ వ్యతిరేక ఉద్యమం ఉధృతంగా చేపట్టారని అన్నారు. ఏక్ దేశ్ మే దో నిషాన్ దో ప్రధాన్ దో విధాన్ నహి చలేగా నహి చలేగా అంటూ దేశమని నినాదించారు. ఈ కార్యక్రమంలో బత్తిని సాయగౌడ్, మేకల మల్లేశం యాదవ్, మామిడి హరీష్,నాగ సముద్రాల సంతోష్, ముత్తక్కలతో పాటు వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి అధికారుల సహకరించాలి

**- లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్**

**సూర్య గంభీరావుపేట**



ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి అధికారులు సహకరించాలని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్ కోరారు.గంభీరావుపేట మండలంలోని జగదంబ తండాలో లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ బానోతు నరేష్ నాయక్ పర్యటించారు.అనంతరం అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో అజ్మీర రాజి లావణ్య లు గత 30 సంవత్సరాలుగా గుడిసె వేసుకొని జీవిస్తున్నారని వాళ్ళ కూతుర్ల వివాహాలు కూడా అదే గుడిసె ముందు చేశారని అన్నారు. నిరుపేదలైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ మంజూరు చేయడంతో వారు అదే గుడిసె ముందు ముగ్గు పోస్తున్నారు కానీ దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుపడినట్లు అటవీ శాఖ అధికారులు గత 20 రోజుల నుండి అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తండాలన్నీ కూడా అడవులను అనుకొనే ఉన్నాయని, అలాంటి వారికి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను కట్టుకునేందుకు అధికారులు అనుమతించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు**

**సూర్య గంభీరావుపేట**



జన సంఘ వ్యవస్థాపకులు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 124 జయంతి వేడుకలను బిజెపి మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేశ్ నాయకులతో కలిసి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా కోడె రమేష్ మాట్లాడుతూ దేశంలోనే తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న మహొన్నత వ్యక్తి అని అంచలంచలుగా ఎదిగి దేశ చరిత్రలో చెదరని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లు మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్. కోశాధికారి నాగరాజు గౌడ్ డాక్టర్ సత్యనా రాయణ దేవేందర్ యాదవ్ రాజేష్ శ్రీనివాస్ చారి నర్సింలు సంతోష్ శ్రీనివాస్ నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**- కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి.**

కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని బిజెపి మండలాధ్యక్షుడు కోడె రమేష్ సూచించారు. నర్మాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బిజెపి బలోపేతానికి కార్యకర్తలు నాయకులు కృషి చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్ ను కోడె రమేష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి గుర్రం నాగరాజుగౌడ్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ నర్సింలు శ్రీనివాస్ చారి దేవా గౌడ్ ఎల్లం రాజు అనిల్ బాబు దేవరాజ్ రాజేష్ అనిల్ అరుణ్ అన్వేష్ గౌడ్ రమేష్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నేడు నాన్ టీచింగ్ అభ్యర్దులకు కె.జి.బి.వి/ఆదర్శ పాఠశాలల ఇంటర్వ్యూ లు

**- మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్**

**సూర్య బోయినపల్లి**

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాన్ టీచింగ్ పోస్టు హెడ్ కుక్ -1 మరియు ఆదర్శ పాఠశాల లో నాన్ టీచింగ్ అసిస్టెంట్ కుక్ -2 గల వాటికి మండలంలోని మహిళా అభ్యర్దుల నుండి దరఖాస్తులు తేది 25.06.2025 నుండి 27.06.2025 (03) దరఖాస్తులు స్వీకరించగా గడువు తేది లోపల 10 మంది అభ్యర్దులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్దులు నేడు 07.07.2025 సోమవారం రోజున మండల విద్యాధికారి కార్యాలయం బోయినపల్లి లో హాజరు కావాల్సిందిగా మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్ ప్రకటన ద్వారా తెలిపారు. ఇట్టి ఇంటర్వ్యూలు మండల విద్యాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల తహశీల్దారు ఆద్వర్యంలో త్రీమెన్ కమీటి ద్వారా ఎంపిక జరుగుతుందని ఎంపికైన వారి వివరాలు జిల్లా విద్యాధికారి కార్యాలయం రాజన్న సిరిసిల్లా కి పంపిచడం జరుగుతుందని తెలిపారు.

## మోడల్ స్కూల్ నుంచి ఐఐఐటి కి ఐదుగురు విద్యార్థుల ఎంపిక-

**-ప్రిన్సిపాల్ అరవ రఘునాథ్**

**..సూర్య బోయినపల్లి**




ఇటీవల వెలువడిన ఐఐఐటి ఆర్జియుకె టి బోయినపల్లి మోడల్ స్కూల్ నుంచి కె. అక్షిత, పి.రిత్విక్, వర్షిని , అక్షయ్ కుమార్, అంజలి అనే విద్యార్థులు సీట్లు సాధించరు. పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘునాథ్ మాట్లాడుతూ 2024 -25, విద్యా సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాల లో 100% ఉత్తీర్ణత సాధించి, 83 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్ష రాస్తే 64 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించి రాష్ట్రస్థాయి లో సరికొత్త రికార్డు సృష్టించడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం గాను ఇదే ఒరవడి కొనసాగిస్తూ ఐఐఐటి లో బాసరలో ఇంతకంటే ఎక్కువ విద్యార్థులు సాధిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

జగిత్యాల
సోమవారం 7 జూలై 2025 4


# సనాతన ధర్మంలో గురువుకు మహోన్నత స్థానం

## - శ్రీ గురుపూజ ఉత్సవాలలో ఆర్.ఎస్.ఎస్ వక్తల ఉద్ఘాటన

**సూర్య, రాయికల్**

సనాతన ధర్మంలో గురువుకు మహోన్నత స్థానం ఉన్నదని రాయికల్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కరీనగర్ విభాగ్ సహకార్యవాహ్ రంగస్వామి జీ,రామాజీపేట్,భూపతిపూర్ లలో జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ వేముల రాంరెడ్డి జీ, మహితాపూర్‌లో జిల్లా సహకార్యవాహ్ సాయి మధుకర్ జీ, చెర్లకొండాపూర్, మూటపెల్లిలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్‌లు ఉద్ఘాటించారు.ఆయా శాఖల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ గురుపూజ ఉత్సవాలలో వారు మార్గదర్శనం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలపడము ఆర్.ఎస్.ఎస్ లక్ష్యమని,నిత్య శాఖల ద్వారా సంఘం జాతీయ భావాలు కలిగి ఉన్నతమైన



వ్యక్తుల నిర్మాణం చేస్తుందని అన్నారు.సంఘం ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని, అనాదిగా వస్తున్న గురుపరంపర విశిష్టతలను తెలియజేశారు.హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా సంఘం పని చేస్తుందని,సంఘం శతజయంతి ఉత్సవాల సందర్భంగా పంచపరివర్తన్ లో కులాలను, రాజకీయాలకు అతీతంగా హిందూ సమాజం సామాజిక సమరసత,పర్యావరణ పరిరక్షణ కలిగివుండాలని,ఆదర్శవంతమైన జీవితంతో సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ ఆచరింపజేయాలని అన్నారు.అంతర్గత దేశ ద్రోహుల ద్వారా పెను ప్రమాదం సంభవించవచ్చని, స్వయం సేవకుల,హిందూ సమాజం సంఘటిత శక్తి ద్వారా హైందవ ధర్మం నిలబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఏస్.ఏస్. నాయకులు తురగ రాజిరెడ్డి, రాంగోపాల్, తిరుపతి రావు,వేణు రావు,బోడ్గం మోహన్ రెడ్డి,జితేందర్ రెడ్డి,తోపారపు రవీందర్,వీరబత్తిని శంకర్, మామిడాల లక్ష్మీనారాయణ,గన్నవరం గంగాధర్,అశోక్,పందిరి లక్ష్మీనర్సయ్య,కుర్ర శ్రీనివాస్, అంబల్ల శివ,మహేష్,ముత్యం రెడ్డి,జక్కుల చంద్రశేఖర్, మర్యాద సత్యనారాయణ,దేవుని నారాయణ,చింత రాజేశ్,మహిపాల్ రెడ్డి,కోల శంకర్,శ్రీనివాస్ స్వయం సేవకులు పాల్గొన్నారు.

# హక్కులను ప్రసాదించిన అంబేద్కర్‌ను ప్రతి శ్వాసలో స్మరించుకోవాలి

## - ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మనకు హక్కులను ప్రసాదించిన అంబేద్కర్ ను ప్రతి శ్వాసలో స్మరించుకోవాలని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈ రోజు తొలి ఏకాదశి పండుగ అందరు భక్తి శ్రద్ధలతో స్వేచ్ఛగా జరుపుకుంటున్నారు. ఆ స్వేచ్ఛను ప్రసాదించిన దేశ నాయకుడు అంబేద్కర్‌కి పూల మాలతో నివాళ్లు అర్పించడం దైవాన్ని దర్శించుకున్న ఆనందం కలిగిందన్నారు. మనం బట్ట కట్టుకొని హక్కుల్ని పొందుతు సామజిక న్యాయం సాధించుకుంటున్నాం అంటే కేవలం అంబేద్కర్ ముందు చూపుతో బావి తరాలని



దృష్టిలో ఉంచుకొని రచించిన రాజ్యాంగం ద్వారానే సాధ్యమైందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర అవతరణ, జగిత్యాల జిల్లా ఎర్పాటు జరిగిందన్నారు. జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ గా మహిళగా తాను పదవి చేపట్టిన అంటే రాజ్యాంగం కల్పించిన అవకాశం అని తెలిపారు. బడుగు, బలహీన, బహుజన, దళిత ప్రజల సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ప్రభుత్వాలు చేపట్టి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నాయంటే రాజ్యాంగం కల్పించిన రక్షణలే కారణం అని స్పష్టం చేశారు. కేవలం జయంతి, వర్ధంతిల సమయంలో మాత్రమే కాకుండా ప్రతి ఆదివారం అంబేద్కర్ ని స్మరించుకోవడం ఇట్టి కార్యక్రమం చేపడుతున్న నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఎర్పాటు చేసుకుని నివాళ్లు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దెల నారాయణ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు నకుమాళ్ళ లక్ష్మీనారాయణ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర కార్యదర్శి నక్క విజయ్, దాసరి లచ్చయ్య మాజీ సర్పంచ్, భారీశే కళా వేదిక జిల్లా అధ్యక్షులు పులి గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ జగిత్యాల అర్బన్ సంఘ మహేష్, పడిందం వెంకటేష్, విశ్రాంత ఉద్యోగుల సంఘము జిల్లా కార్యదర్శి కంటే అంజయ్య, పొనగంటి రాజారత్నం మాల మహా నాడు గొల్లపల్లి అధ్యక్షులు, బొల్లం రమేష్, దుర్గం కృష్ణ కుమార్, దశండ్ల కమలాకర్, నక్క గంగయ్య, తూము వెంకటేష్, బోట్ల రత్నయ్య,సంకె మహేష్, దాసరి ప్రవీణ్ అంబేద్కర్ వాదులు, అభిమానులు పాల్గొన్నారు.

## సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలి

### - ముకాస జిల్లా అధ్యక్షుడు చెదలు సత్య నారాయణ పటేల్

**సూర్య - కథలాపూర్**



సకాలంలో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చెదలు సత్య నారాయణ పటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని చింతకుంట గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి బోనం ఎత్తుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు,ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భైర హేమలత - మల్లేష్, కాటిపల్లి పెద్ద భూమరెడ్డి, లోక నర్శ రెడ్డి, కట్ట శంకర్, బజాజ్ మహేష్ తదితరులు ఉన్నారు.

## బంజారుల సమస్యలు తీర్చాలని ఎమ్మెల్సీకి వినతి


**సూర్య,రాయికల్**




ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు గుగులావత్ చిరంజీవి రాష్ట్ర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్సీ రాములు నాయక్ ని కలిసి మండల పరిస్థితులను వివరించి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో ట్రైబల్ హై స్కూల్ డిగ్రీ వరకు గురుకులాలు లేదనీ,దాదాపు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఉన్నాయనీ,కేవలం జగిత్యాల జిల్లా కేంద్రంలో లేదని,మండలంలోని వడ్డె లింగాపూర్ గ్రామంలో మినీ గురుకుల పాఠశాల మాత్రమే ఉందని, విశాలమైనటువంటి భవనం కలిగి, అందులో డిగ్రీ వరకు తరగతులు పెంచితే బాగుంటుందని,గిరిజన పిల్లలు చదువుకోవడానికి వీలుగా ఉంటుందని ఎమ్మెల్సీ౽విన్నవించినట్లు ఆయన తెలిపారు.ఎస్సీ ఎస్టీ మైనార్టీ మంత్రి మా జిల్లా నుంచి ఉన్నారు కాబట్టి వారి దృష్టికి తీసుకెళ్లి,వడ్డే లింగాపూర్ మినీ గురుకులాన్ని ప్రమోట్ చేసి డిగ్రీ వరకు పెంచే దిశగా మాట్లాడవలసిందిగా కోరినట్లు ఆయన తెలిపారు.

## తొలి ఏకాదశి నాడు దేవాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని గ్రామాలలో ఆంజనేయ, దేవాలయాలలో తొలి ఏకాదశి పురస్కరించుకొని పూజారులు ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు. ఉండేడా గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రశాంత్ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. ఆయన ఏకాదశి పురస్కరించుకొని మాట్లాడుతూ, మంచిపని ప్రారంభించినా దశమి ఏకాదశులకోసం ఎదురుచూడటం ప్రజలకు అలవాటు. ఏడాది పొడుగునా ఉండే 24 ఏకాదశుల్లో, ఆషాఢ శుక్ల ఏకాదశి తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. పూర్వకాలంలో ఈ రోజునే సంవత్సరారంభంగా పరిగణించేవారు. వానకారు మొదలైతే అనారోగ్యాలు తలెత్తడం సహజం. శరదృతువు యమ దంష్ట్రిక యముడి కోర, ఉత్తరాయణం కన్నా దక్షిణాయనంలో పండుగలూ పబ్బాలూ ఎక్కువ. లంఖణం పరమ ఔషధం అనే ఉపవాస దీక్షకు నాంది తొలి ఏకాదశి. ఆషాఢమాసము శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాల కడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలి ఏకాదశిగా పరిగణిస్తారు అని అన్నారు.

## తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లాకేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం తొలి ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పల్లకి సేవా అత్యంత వైభవంగా నిర్వహించారు. సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమములో ఫౌండర్ &ఛైర్మెన్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్త భారతాల రాజసాగర్ శ్రీధర్, పల్లెర్ల ఉమాపతి, మార రాజేశం, గూడూరు శ్రవణ్ కుమార్, అర్చకులు చిలకముక్కు విష్ణు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి/ భీమారం**



మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో ఆదివారం రోజు తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెసి డెంట్ బంగారు దీపక్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బంగారు దీపక్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సామా జిక న్యాయం సాధకుడు, అనగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటు పడిన గొప్ప సంఘసంస్కర్త, హరిత విప్లవంలో కీలక భూమిక పోషించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమారం సొసైటీ ఛైర్మన్ కానుగంటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుధ వేణి, భూమేష్ గౌడ్, రంగాపూర్ గంగాధర్, కాటి పెల్లి మహేష్, చాకలి నరసయ్య,ఎర్ర పెద్ద అంజయ్య, కంచి రమేష్‌లు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 7 జూలై 2025 5


## ప్రజా సమస్యల కోసం శ్రమించేది పాత్రికేయులు మాత్రమే

**- మానవ వికాస వేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు రామస్వామి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రజా సమస్యల కోసం శ్రమించేది పాత్రికేయులు మాత్రమే అని మానవ వికాస వేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామస్వామి అన్నారు. ఆదివారం కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇటీవల పెద్దపల్లి జిల్లా టీయుడబ్ల్యూజే(ఐజేయూ) ఎన్నికల్లో జిల్లా సంయుక్త కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా గాదె బాలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు స్వీట్లు తినిపించారు. నిరంతరం ప్రజా సమస్యల కోసం శ్రమించే జర్నలిస్టుల సేవలు మరువలేనివని దాసరి రామస్వామి అన్నారు. . ఈ సందర్భంగా రామస్వామి తో పాటు పులిపాక దేవ పలువురు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి సమాజంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సామాన్యులకు సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేసే వృత్తి జర్నలిజం అని పేర్కొన్నారు. జర్నలిస్ట్ గా జబ్బర్ ఖాన్ 30 సంవత్సరాల పైచిలుకు పాత్రికేయుని గా పనిచేస్తూ మండలంలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేస్తూ వార్త కథనాలు రాయడం సంతోషదాయకం అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో జబ్బర్ ఖాన్ , గాదె బాలు జిల్లా స్థాయిలో ఎన్నికవడం కమాన్పూర్ మండలానికి గర్వకారణం అని అలాగే కమాన్పూర్ మండలానికి చెందిన వారు కావడం మాకెంతో గర్వకారణమని, జబ్బర్ ఖాన్ మరియు గాదే బాలు మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవలు అందించాలని కోరారు. అలాగే వీరితోపాటు పాత్రికేయులు బండ సాయి శంకర్ మరియు ఆరేపల్లి శంకర్ లను సైతం శాలువాలతో అనంతరం సామ్రాట్ రాజేష్ పాత్రికేయులకు డైరీ పెన్ను మరియు అంబేద్కర్ ఫోటోలను అందజే శారు. ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామ స్వామి, సామ్రాట్ రాజేష్, అంబటి కనకయ్య డాన్స్ మాస్టర్ దేవ కాసరవి సదయ్య లక్ష్మణ్ నర్సింగరావు ,మ్యాజిక్ శశి ,సంచు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**-శ్రీ ఆదివరాహ స్వామి ప్రాంగణంలో భక్తుల కిటకిట**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లో తొలి ఏకాదశి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చుకున్నారు. మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరాహ స్వామి ప్రాంగణంలో తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచే భక్తులు భారీ ఎత్తున హాజరు కావడంతో ప్రాంగ ణమంతా రద్దీగా మారింది. వాహనాలు ఒకేసారి రావడంతో వాహనదా రులు ఇబ్బందులకు గురయ్యారు దీంతో ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాలను క్రమబద్ధీకరించారు. ఏకాదశి సందర్భంగా మహిళలు ఉపవాస దీక్షలు పాల్గొన్నారు. అలాగే ఆలయాల్లో శ్రీహరిని పూజించారు. శ్రీ ఆదివరాహ స్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో కోల్ బెల్ట్ ప్రాంతంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి నలుమూలల నుంచి భక్తులు భారీ ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. భక్తులు మొక్కు ప్రకారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని నాగులమ్మ వద్ద సైతం మహిళలు పాలు పోసి పూజలను నిర్వహించారు. ఆలయంలో రామానుజన్ అయ్యగారు ఆధ్వర్యంలో స్వామి వారి వద్ద అభిషేకం చేశారు. కాగా తొలి ఏకాదశి వేడుకలను మండలంలోని గుండారం జూలపల్లి పెంచికలపేట పీరా పల్లి రొంపికుంట తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు.

## ముస్త్యాల గ్రామ పంచాయతీకి నిధులు మంజూరు

**-మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన రామగిరి లావణ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ముస్త్యాల గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు లు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ గ్రామానికి మరిన్ని అంతర్గత రోడ్లకు నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. మంత్రి శ్రీధర్ బాబు హయాంలో మంథని నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కేవలం మంత్రి శ్రీధర్ బాబు మాత్రమేనని స్పష్టం చేశారు.

## పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన జబ్బర్ ఖాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పాత్రికేయ వృత్తి కే వన్నెతెచ్చిన జబ్బర్ ఖాన్ అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సామ్రాట్ రాజేష్ అన్నారు. ఆదివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో పాత్రికేయులకు ఆయన డైరీలు మరియు పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి కత్తి మీద సాము లాంటిది అని అన్నారు. జబ్బర్ ఖాన్ గత 33 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ విలక్షణమైన వార్తలు రాయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే ఎన్నో ప్రజా ఉపయోగకరమైన వార్తలను రాసి ప్రజలకు దగ్గర అయ్యారని అన్నారు. కమాన్ పూర్ మండలం లో అన్ని వర్గాల ప్రజలకు అన్ని పార్టీల నాయకులకు కలుపుగోలుగా ఉండే వ్యక్తి జబ్బర్ ఖాన్ అని అన్నారు. ఆయనకు ఇటీవల టీయుడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ జిల్లా కార్యదర్శి గా నియమితులైనందుకు శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండ సాయి శంకర్, దాసరి రామస్వామి, గాదె బాలు, పులిపాక దేవా, మ్యాజిక్ శశి, నర్సింగరావు, కాస రవి, అంబటి కనకయ్య, సుంచు శ్రీనివాస్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటి లో ఇద్దరు విద్యార్థినులకు చోటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతి పూర్తయిన విద్యార్థులలో పాగాల రసిత, శ్రీమంతుల లోహిత ఇద్దరికీ బాసరలోని ఐఐఐటి ఆరు సంవత్సరాల కోర్సులలో సీటు లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్కా రామ్ కిషన్ రావు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉపాధ్యాయులందరూ ఎంతో అంకిత భావంతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ ఇద్దరు విద్యార్థులు రామగిరి మండలం లో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచారని తెలిపారు. కావున తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదివితే ఐఐఐటి లాంటి కోర్సులలో చదివే అవకాశం లభిస్తుందన్నారు. ఇద్దరు విద్యార్థులను పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## జులై 9న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు**

**సూర్య- సుల్తానాబాద్**



జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె ను కార్మిక సోదరులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు. కోరారు. ఆదివారం స్థానిక పూసాల పెద్దమ్మ గుడి వద్ద లారీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన పోస్టర్ ను ముత్యం రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేస్తూ, యజమానులకు లాభం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మికులందరికీ నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక,ఉద్యోగ సంఘాలు, లారీ డ్రైవర్స్ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు , పోగుల తిరుపతి, జంగా తిరుపతి రెడ్డి, రైస్ మిల్లు గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, అమ్ముల మల్లేష్, ఆసంపల్లి తిరుపతి, మాతంగి శంకర్, సుధాకర్ రెడ్డి,వెంకటేష్, కిరణ్ కుమార్,రాజ్ కుమార్, సంపత్ పాల్గొన్నారు.

## దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు అంబేద్కర్

**-జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ అన్నారు. ఏపిఏ డివిజన్ అడ్రియాల గనిపై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ దళితుల కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిఎంలు నరేంద్ర సుధాకరరావు(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వర రావు(ఏపిఏ), ప్రాజెక్ట్ ఆఫీసర్ జనార్ధన్, సింగరేణి ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం (140/2018) జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, ఫిట్ సెక్రటరీ మహంకాళి శంకర్, దయాల్ శర్మ, ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్, బ్రాంచ్ సెక్రటరీ ఉదయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ, బండి భాస్కర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ కలువల విజయ్ కుమార్, జనగాం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఘనంగా మొహరం మటికీల వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి, కమాన్ పూర్ మండలంలో మొహరం వేడుకల్లో భాగంగా ఆదివారం మటికీలను భక్తులు తీశారు. కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం, జూలపల్లి, పేరాపల్లి, రొంపికుంట, పెంచికలపేట, రాజాపూర్, తదితర గ్రామాల్లో భక్తులు మట్టికిలను తీశారు. రామగిరి మండలం బేగంపేట, రత్నాపూర్, పన్నూర్, కల్వచెర్ల, నాగపల్లి,రామయ్య పల్లి తదితర గ్రామాల్లో ఈ ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కొత్త చిన్న కుండలను తీసుకువచ్చి వాటిని శుభ్రంగా కడిగి దానికి పూలతో గంధం తో అలంకరించి ఇంట్లో బెల్లం పానకం తీసి ఆ మట్టికిలో పోసి డప్పు చప్పుల మధ్య స్థానిక మసీదులకు తీసుకెళ్లి పీరీల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి వీరిలకు సమర్పించారు. తొమ్మిదో రోజు ఈ మటికిల పానకం చేయడం జరుగుతుంది. అలాగే పదో రోజైన షహదత్ అనగా పెద్ద సరిగతి వేడుకలు సోమవారం జరగనున్నాయి దీంతో మొహరం వేడుకలు ముగింపు జరుగుతుంది. నేటితో గ్రామాల్లో మొహరం వేడుకల సందడి ముగియనుంది.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా తొలి ఏకాదశి వేడుకలు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఆషాడ మాసంలో వచ్చే శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగా జరుపుకోవడం మన ఆచారం ఈ కాలంలో చేసే పూజలు వ్రతాలు అధిక భాగ్యాన్ని కలిగిస్తుందని నమ్మకం.నేటి నుండి దక్షిణాయనంన సూర్యుడు ప్రయాణిస్తాడని సాధుసంతులు ఈ నాలుగు నెలలపాటు ఒకే చోట ఉండి పూజలు నిర్వహిస్తారని శాస్త్రాలు చెబుతున్నాయి.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని



గాంధీనగర్ శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు నేటి తెల్లవారుజాము నుండి ఘనంగా ప్రారంభ మయ్యాయి.భక్తులు ఉదయాన్నే భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.గీత ప్రచార సేవాసమితి,శ్రీ సత్య సాయి సేవ సమితి వారి భజనలు అందరిని ఆకట్టుకున్నాయి.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ



కమిటీ వారు సకల సౌకర్యాలు కల్పించారు.నేటి ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి దర్శనాన్ని భక్తులకు కల్పించారు.మరోవైపు శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## సీల్ ఓపెన్... గ్లాస్ మాయం...?

### - వైన్ షాప్ లో గాజు గ్లాస్ లొల్లి....
### - షాప్ నిర్వాహకులను ప్రశ్నించిన కస్టమర్లు
### - ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో.....
### - కస్టమర్ తో నిర్వాహకుల వాగ్వివాదం?

**సూర్య ఎల్లారెడ్డిపేట**

పండుగ పూట ఇంటికి వచ్చిన చుట్టాలకు దావత్ ఇస్తామనుకుని మందు కొనుగోలుకు వైన్స్ షాప్ కు వెళ్లిన ఓ వ్యక్తి మందు డబ్బా సీల్ ఓపెన్ ఉండి గ్లాస్ మాయం అయిందని షాప్ యజమానితో వాగ్వివాదానికి దిగడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో నూతనంగా వైన్ షాప్ ఏర్పాటు చేశారు. ఆదివారం నాడు తొలి ఏకాదశి కావడంతో తిమ్మాపూర్ కు చెందిన వరద సతీష్ అనే వ్యక్తి తన ఇంటికి వచ్చిన బంధువులకు దావత్ ఇద్దామని మద్యం కొనుగోలుకై వైన్ షాప్ కి వెళ్ళాడు. ఈ క్రమంలో మందు స్టెర్లింగ్ రిజర్వ్ (బి7) బాటిల్ కొనుగోలు చేయగా అందులో రావాల్సిన గాజు గ్లాస్ మాయం కావడంతో షాప్ యజమానిని ప్రశ్నించాడు. సదరు షాప్ యజమాని అందులో గ్లాస్ ఇవ్వకపోగా రాలేదని తనతో దురుసుగా ప్రవర్తించాడని పేర్కొన్నాడు. దీంతో షాప్ యజమానినీ అతను నిలదీయగా నేను నీకు మందు అమ్మను నీ దిక్కున్న చోట చెప్పుకో అని షాప్ నిర్వాహకుడు పేర్కొన్నట్లు బాధితుడు సతీష్ తెలిపాడు. వైన్స్ షాప్ నిర్వాహకులు కస్టమర్లతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని మద్యం కొనుగోలుదారులు కోరుతున్నారు.

## జర్నలిస్ట్ చిత్ర పటానికి ఘన నివాళులు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా టీవి 9 విలేకరి ప్రసాద్ గుండె పోటుతో మృతి చెందాడు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు గుగులోతు తిరుపతి నాయక్ మాట్లాడుతూ.. ప్రసాద్ గత ఎన్నో ఏండ్ల నుంచి విలేకరిగా పని చేస్తు ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లడానికి కృషి చేస్తున్న విలేకరులను ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదనీ అన్నారు.ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలను విలేకరులకు అందిస్తామని గత ప్రభుత్వం ఇప్పుడున్న ప్రభుత్వం చెప్పి కాలయాపన చేయడం తప్ప విలేకరులను పట్టించు కోవడం లేదన్నారు.ప్రభుత్వం అందించాల్సిన సంక్షేమ పథకాలు, వారి కుటుంబంకు ఆర్థికంగా ఆర్థిక సాయం అందించి ప్రభుత్వ అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జోసెఫ్, ప్రెస్ క్లబ్ సభ్యులు రాజం, సాయి కిరణ్, ఏ ఎం సి డైరెక్టర్ లు జోగుల మంజుల, మదన్ లాల్,కాంగ్రెస్ నాయకులు జోగుల కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



## చందుర్తి అఖండభజన కార్యక్రమం లో ప్రముఖులు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక మహాలక్ష్మీ ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా అఖండ భజన కార్యక్రమాన్ని గత 21 సంవత్సరాలు నుండి నిర్వహిస్తున్నారు. ఆదివారం ప్రారంభం అయిన అఖండ భజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను శ్రీ మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ బొజెట్టి భాస్కర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.గత 21 సంవత్సరాల నుండి అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సాదుసజ్జన భజన మండలి కళాకారులను ఈ సందర్భంగా అభినందించారు. 21 సంవత్సరాల క్రితము వర్షాలు లేక పంటలు పండక అమ్మవారి సమక్షంలో అఖండ భజన కార్యక్రమాన్ని దీపం వెలిగించి ప్రారంభించడం జరిగిందని అప్పటినుండి ప్రతి తొలి ఏకాదశి సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరవుతున్న నని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు ఆయన తెలిపారు. కార్యక్రమానికి హాజరైన బిజెపిరాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ. హిందూసంప్రదాయ పండుగలో తొలి ఏకాదశి పండుగకు ప్రాముఖ్యత ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్, చెలుకల తిరుపతి, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు,చందుర్తి పిఏసిఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్,మాజీ సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్, నాయకులు నాగం కుమార్, మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్ , చిలుక పెంటయ్య, గొట్టె ప్రభాకర్ , పులి సత్తయ్య, బొజ్జ మల్లేశం ఆలయ కమిటీ నిర్వాహకులు మేడిశెట్టి రాజు, గోపాలస్వామి, మొగిలయ్య, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి

**సూర్య కరీంనగర్**

నగరంలోని ఆరేపల్లి మెయిన్ రోడ్డులో మసీద్ వద్ద నుండి ఎస్టీఎఫ్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టే డ్రైనేజీ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులు చేపడుతున్నామని గత పాలకులు శివారు ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని అన్నారు.నగరం విస్తరించడం వల్ల ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాల్సిన అవసరముందని ఆదిశగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు వేగవంతం చేసేలా ప్రణాళిక తయారు చేశామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పురుమల్ల శ్రీనివాస్,ఎట్టపు వేణు,తిరుపతి రెడ్డి, వెంకటరెడ్డి,బుర్ర గౌరయ్య,బత్తిని అనిల్, శ్రీకాంత్,అనిఖిత్, రాజయ్య,బాలమల్లు,సాగర్,మురళి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

### - యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి చూపాలి.
### - రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య.

**సూర్య చందుర్తి**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చందుర్తి మండలం రామన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య తొలి ఏకాదశి పర్వదినాన గ్రామయువకుల ఆకాంక్ష మేరకు ఆదివారం రోజున చందుర్తి మండల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభిస్తూ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా దృఢత్వాన్ని కలిగి ఉంటారని అన్నారు. క్రీడాకారులకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ చైర్పర్సన్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారని క్రికెట్ ఈ ఒక్కరోజు టోర్నమెంట్ కి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పోతరాజు నాగేశం, తిప్పని అజయ్ కుమార్,గుడిసె రమేష్, పత్తిపాక బాలు, క్రీడాకారులు, పాల్గొన్నారు.



## కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్ కు తరలింపు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల పశ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా మండలం లోని సబ్బితం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు . ఇందులో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించగా 20 మంది కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారం తో గుమ్మడి ప్రసాద్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్ కు తరలించారు.

## హనుమాన్ నగర్‌లో బీ-ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుల పరామర్శ పర్యటన.

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

హనుమాన్ నగర్‌లో BRS జిల్లా అధ్యక్షులు కోరుకంటి వివిధ కార్యకర్తల ఇంటికి పర్యటన నిర్వహించారు. ఇటీవల చేతికి గాయమై విశ్రాంతి తీసుకుంటున్న BRS నాయకులు గుడెల్లి రాంచందర్ ఆయన ఇంట్లో పరామర్శించి అదే విధంగా, BRS నాయకులు దాసరి శ్రీనివాస్ సతీమణి బండి నుండి పడిపోవడంతో గాయాల నుండి కోలుకుంటున్న సందర్భంలో ఇంటికి వెళ్లి పరామర్శించారు BRS పట్టణ అధ్యక్షులు మేడి సదన్న సతీమణి బండి నుండి పడి గాయపడ్డారు. వారి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను ధైర్యం చెబుతూ ఆరోగ్యం పొందాలని చెప్పారు.18వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శకుంతల ఇంట్లో తేనేటి విందు స్వీకరించి, స్థానిక డివిజన్ నాయకులతో కలిసి ప్రాంతంలో తిరిగి సమస్యలు తెలుసుకున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తీవ్రంగా విఫలం అయింది అని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు గృహ అవసరాలకు సిలిండర్ లో రాయితీ కల్పిస్తామని చెప్పి హామీ ఇచ్చిన ఇంతవరకు నెరవేర్చలేదు అని అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద డబ్బులు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు విద్యార్థులు యువతకు ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ సఫలం కాలేదు అని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే రాబోవు స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య తిమ్మాపూర్**

జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడిన మహానేత, భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర కొనియాడారు . తిమ్మాపూర్ మండలం అలుగునూర్ 133,134 పోలింగ్ బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చిందం అంజి ల ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్యఅతిథి హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర ముందుగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు . అనంతరం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి కాలనీ చౌరస్తా, పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణ వద్ద 11 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు.



శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం , సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ రాజకీయాలు , విధానాలు, జాతి ప్రయోజనాలు , విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు . శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి ముందుకు కొనసాగుతుందన్నారు.వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ విజయవంత పాలన 11 ఏళ్లుగా కొనసాగిస్తుందన్నారు .2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తుందని తెలిపారు. వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్ , నోట్ల రద్దు , జీఎస్టీ , మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలు దేశ భవిష్యత్తుకు కీలకంగా మారాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్తూరి శ్రీనివాస్, 133,134 పోలింగ్ బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చిందం అంజి, బండి స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన టిఎన్జీవో నాయకులు

**సూర్య కరీంనగర్**




తొలి ఏకాదశి పండుగ సందర్భంగా టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి వెనుకబడిన తరగతుల, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పండగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులకు సంబంధించిన పలు సమస్యలను మంత్రికి విన్నవించడం జరిగినది. రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన కామన్ మెనూను వసతి గృహాలకు అమలు పరచడంలో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి వివరించడం జరిగింది. అలాగే చాలా కాలంగా పెండింగ్లో ఉన్నటువంటి వసతి గృహ సంక్షేమాధికారుల పదోన్నతుల్లో ఏర్పడిన ప్రతిస్తంభన గూర్చి విన్నవించడం జరిగింది. దానికి మంత్రిగారు సానుకూలంగా స్పందించి కమిషనర్లతో చర్చించి త్వరలో సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. దానికి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేమ్ లక్ష్మణరావు జిల్లా నాయకులు మల్క రాజేశ్వరరావు, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మచ్చేందర్ జిల్లా అధ్యక్షులు బోనాల రవి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్యామా ప్రసాద్ జయంతి



**సూర్య కొత్తపల్లి**


కొత్తపల్లి పట్టణంలో భారతీయ జనసం వ్యవస్థాపకులు దేశాయ్ ఐక్యతకు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ సమప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెరుగు మల్లేశం ఆధ్వర్యంలో మొక్కలు నాటి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తోటి బ్యాచ్‌మేట్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన పోలీసులు

**సూర్య కరీంనగర్**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 2009 SI బ్యాచ్‌కు చెందిన 1100 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లు (SIs) ఈ రోజు తమ బ్యాచ్‌మేట్, కోనసీమ జిల్లా ఆలమూరు SHOగా విధులు నిర్వహించిన ఎం. అశోక్ స్వగ్రామం నర్సాపురం గ్రామానికి వచ్చి ఆయన నివాసంలో నివాళు లర్పించారు.2025 జూన్ 26 వ తేదీ తెల్లవారుజామున విధి నిర్వహణలో ఉన్న సమయంలో కొడద వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎం. అశోక్ మరియు ఆయన తోటి కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ ఘోరంగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా, 2009 బ్యాచ్‌కు చెందిన అధికారులు అశోక్ కుటుంబాన్ని పరామర్శించి, ఆయన భార్యకు, బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న కుమారుడికి, తొమ్మిదో తరగతి చదువుతున్న కుమారుడికి ధైర్యం చెప్పారు. బ్యాచ్ తరపున ఏర్పాటైన 2009 బ్యాచ్ SIs (AP & TS) వెల్ఫేర్ సొసైటీ ద్వారా రూ. 26 లక్షల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో కుటుంబానికి అందజేశారు.తర్వాత వారు ఆలమూరు గ్రామాన్ని సందర్శించి బ్లెస్సన్ జీవన్ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు.2020లో స్థాపితమైన 2009 బ్యాచ్ వెల్ఫేర్ సొసైటీ ఇప్పటివరకు తమ బ్యాచ్‌కి చెందిన అవసరాల్లో ఉన్న కుటుంబాలకు రూ. 2 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించడం గర్వకారణం. పోలీస్ శాఖలోని ఐక్యత, మానవత్వం, సహెూదర భావానికి ఇది ఒక శాశ్వత గుర్తుగా నిలుస్తోంది. ఈ స్ఫూర్తితో ఇతర బ్యాచ్‌లు కూడా ఇలాంటి సంక్షేమ సంఘాలను స్థాపించి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి.




## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**సూర్య గంగాధర**



గంగాధర మండల కేంద్రం లో డా,, బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గంగాధర ప్రవీణ్ ఆధ్వర్యంలో. బాబు జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతిని గంగాధర మండల కేంద్రంలో ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల కోసం కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఇట్టి ఈ కార్యక్రమం లో తొందుర్తి చంద్రశేఖర్ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి , లింగాల దుర్గయ్య,మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు , తాళ్ల స్వామి, దోమకొండ మల్లయ్య ,ద్యావ శ్రీనివాస్, చిలుముల రాజయ్య, ద్యావ సంజీవ్, బిజిగిరి కొండయ్య , గంగాధర రవి, గంగాధర కొమురయ్య , యువ నాయకులు కోడి చంద్రశేఖర్, లక్కం అజయ్ ,తాళ్ల రాజశేఖర్, ద్యావ శ్రీనివాస్, పురం వెంకటేష్, ద్యావ సురేష్, శనిగరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు

**సూర్య కరీంనగర్ టౌన్**




లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన, లయన్స్ క్లబ్ గోపాలరావుపేట సంయుక్త ఆధ్వర్యంలో వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో, కరీంనగర్ (రేకుర్తి) శాతవాహన కాలనీలో పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగింది, ఈ సందర్భంగా గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ పశువుల నుండి, జంతువుల నుండి సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా కుక్క కరిచినప్పుడు ప్రాణాంతక రేబిస్ వ్యాధి సోకకుండా షెడ్యూల్ ప్రకారం వైద్యుల సూచనల మేరకు టీకాలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ పాశం నర్సింహారెడ్డి, పాస్ట్ పేసిడెంట్స్ లయన్ మానువాడ శంకర్, లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇంటర్మీడియట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**.సూర్య కొత్తపల్లి**



నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇంటర్మీడియట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని సామజిక కార్యకర్త ,న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్మీడియట్ కళాశాలలు కరీంనగర్ జిల్లాలో నడుస్తున్నాయని తక్షణమే వారిపై సర్వే నిర్వహించి వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ కనీసమైన నిబంధనలు కూడా పాటించకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని తక్షణమే ఇంటర్మీడియట్ అధికారులు చొరవ తీసుకొని కళాశాలలను రద్దు చేయాలని తెలిపారు. ఆయన వెంట శ్రీకాంత్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు, కార్మికులకు సేవ చేయడానికే గడ్డం కుటుంబం

### - సింగరేణి కార్మికులకు సొంతింటి కలను నెరవేరుస్తా


### - రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణాకు చెక్

### - ప్రజలకు సేవ చేస్తేనే మాకు ఆనందం

### -రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**సూర్య-గోదావరిఖని:**
తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద ప్రజలు, కార్మికులతో పాటు ముఖ్యంగా పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు, సింగరేణి కార్మికులకు వారి కుటుంబాలకు సేవ చేయడానికే గడ్డం కుటుంబం ఉందని తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మంత్రి హెూదాలో మొదటిసారిగా రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి వచ్చిన ఆయనకు ఇక్కడి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, మాల మహానాడు, వివిధ కుల సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని ఆర్కే గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన సన్మాన మహెూత్సవ కార్యక్రమంలో మంత్రి వివేక్ మాట్లాడుతూ తన తండ్రి జి.వెంకటస్వామి(కాకా) పై చూపిన ప్రేమ.. ఆదరాభిమానాలు ఆయన వారసులుగా వచ్చిన తనపై, ఎంపీ వంశీకృష్ణ పై కూడా చూపించాలని ప్రజలను, కార్మికులను కోరారు. తమ కుటుంబం పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మాత్రమే నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, కాకా కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నష్టాల ఊబిలోకి కూరుకుపోయిన సింగరేణి కాలరీస్ ను కాపాడడమే కాకుండా అప్పుడున్న లక్షమంది కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించారని గుర్తు చేశారు. తాను పెద్దపల్లి పార్లమెంటుకు ఎంపీగా ఉన్న సమయంలో మూతపడిన ఎఫ్.సి.ఐ ను అప్పుడున్న కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి పునః ప్రారంభించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరిగిందని, దాని ఫలితమే ఇప్పుడున్న ఆర్.ఎఫ్.సి.ఎల్ అని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన మలి విడత ఉద్యమ సమయంలో తనకు మంత్రి పదవి ఇస్తానని ఆశ చూపెట్టినా తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం ఢిల్లీ పెద్దలతో కొట్లాడి ప్రత్యేక రాష్ట్ర అవశ్యకత వారికి వివరించి ఒప్పించి, మెప్పించి రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని వివేక్ వివరించారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను తాను తీసుకుంటున్నానని సభా వేదికగా ప్రకటించారు. కార్మికులకు సంబంధించిన ఏ సమస్యలు ఉన్న నేరుగా తన వద్దకు వచ్చి తెలియజేయాలని, సింగరేణి లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు సంబంధించి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అక్రమ ఇసుక దందా చేసేవారి ఆగడాలకు అడ్డుకట్ట వేయడం జరుగుతుందని, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేటువంటి ఇసుకను కొంతమంది బకాసురులు మింగి వేయడాన్ని తమ ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. తాను, తన కుటుంబం రాజకీయాల్లోకి వచ్చింది కేవలం ప్రజలకు సేవ చేయడానికి మాత్రమేనని, ప్రజలకు సేవ చేస్తేనే మాకు ఆనందమని వివేక్ తేల్చి చెప్పారు. ఇంకా ఈ సన్మాన మహెూత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బి.వెంకట్ రావు, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్ టియుసి సీనియర్ నేత, ఎన్టీపీసీ ఎన్.బి.సి మెంబర్ బాబర్ సలీం పాషా, సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, గాజుల లక్ష్మీరాయమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.మల్లికార్జున్, తొగరి తిరుపతి, రాచకొండ కోటేశ్వర్లు, మల్లేష్, కలువల సంజీవ్, దీపక్, బోయిని మల్లేష్ యాదవ్ తదితరులతోపాటు అధిక సంఖ్యలో పలు సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వందల సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తానికి మంత్రి వివేక్ సన్మాన మహెూత్సవ కార్యక్రమం విజయవంతం అయిందనే చెప్పుకోవచ్చు.





# వేద పండితులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - వేద పండిత విద్యార్థులకు పట్టాల పంపిణీ

**సూర్య, వేములవాడ**
శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సులో భాగంగా వేద పండితులకు నిర్వహించిన చతుర్వేద స్మార్త పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 157 మంది వేద పండిత విద్యార్థులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పట్టాల పంపిణీ చేశారు. తొలి ఏకాదశి సందర్భంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజ చేశారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వేద పండిత విద్యార్థులకు నిర్వహించే చతుర్వేద స్మార్త పరీక్షలు తెలంగాణ రాష్ట్రంలో వేములవాడ లో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని, హైందవ సంస్కృతిలోని వేదాలను ప్రపంచంలోనే ఇతర దేశాలు ఆచరిస్తున్నాయన్నారు. అనేక ఆశ్రమాల్లో దేవాలయాల్లో భక్తుల సంఖ్య రోజూ రోజుకు పెరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న భక్తుల సంఖ్య అనుగుణంగా ఆలయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో పరీక్ష రాసే వేద విద్యార్థుల సంఖ్య పెరగాలని, రాష్ట్ర ప్రభుత్వం వేద పండితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మన పూర్వీకులు తలపత్ర గ్రంథాల ద్వారా వేదాలను మనకు అందించారని,
గతంలో రాజన్న దేవస్థాన చైర్మెన్ గా చేసిన సందర్భంగా ఆలయంలో అనేక అభివృద్ధి పనులు చేశానని గుర్తుచేశారు. రాజన్న ఆలయ విస్తరణ చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నామనీ అన్నారు.
నాలుగు సార్లు శృంగేరి వెళ్లి ఆలయ అభివృద్ధి విస్తరణ పై పీఠాధిపతులతో చర్చించి ముందుకు వెళ్తున్నామన్నారు. 47 కోట్లతో రోడ్డు వెడల్పు,35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం చేస్తున్నామని, 150 కొట్లు రాజన్న ఆలయ అభివృద్ధికి కేటాయించడం జరిగిందన్నారు. వేలాదిగా వచ్చే రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం ముందుకు పోతున్నామన్నారు. 76 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు టెండర్లు పిలుస్తున్నామనీ, త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. రాజన్న ఆలయ విస్తరణ ఏ ఒక్కరి స్వంత ఎజెండా కాదని, ఇది రాజన్న భక్తుల ఎజెండ అన్నారు. ప్రతీ ఒక్కరి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు పోతామనీ, రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణకు అందరూ కలిసి రావాలన్నారు. రోడ్డు వెడల్పులో భూ నిర్వాసితుల త్యాగం మరవలేనిదని, వారికి ప్రభుత్వం తరుపున ప్రత్యేక ఆలోచలు చేస్తుందన్నారు. పట్టాలు పొందుతున్న వేద పండిత విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు.



# సుల్తానాబాద్ గోశాల వెనుక మతలబేంటి..?

(మొదటి పేజి తరువాయి)

రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బండారి సూర్య గోశాల పేరిట ఎద్దులను, గోవులను బయటకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ నయా దందా కొనసాగిస్తున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని మార్కండేయ కాలనీలో గల ప్రభుత్వ భూమిలో ఇప్పటివరకు మున్సిపల్ అనుమతులు లేకుండా దర్జాగా నిర్వహిస్తున్న ఈ గోశాలకు నిర్వహణ వెనుక మతలబేంటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన రైతులు తిరుపతి సింగిరెడ్డి రాజిరెడ్డి, కూచుకుంట్ల రాజేశ్వర్ రెడ్డి,, మల్లారపు దుర్గయ్య కాంపల్లి అంజయ్య , కాంపల్లి కిరణ్ , మల్లారపు మల్లేష్ లు ఆషిఫాబాద్ జిల్లా కౌటాల మార్కెట్ నుండి జూన్ 3 న 8 లక్షల యాభై వేయిల విలువ చేసే 17 ఎద్దులను కొనుగోలు చేసి తమ గ్రామానికి వస్తుండగా ఐబి తాండూరు చెక్ పోస్టు వద్ద పోలీసులు వారి వ్యాన్ ను పట్టుకొని ధర్మశాస్త్ర గోశాల తరలించారు , మరుసటి రోజు సదరు రైతులు ఎద్దులను కొనుగోలు చేసిన రశీదులను తీసుకుని బెల్లంపల్లి కోర్టు నుండి రిలీజ్ ఆర్డర్ తీసుకొని గోశాల కు వెళ్లేసరికి 17 ఎద్దులకు గాను 10 ఎద్దులు మిగిలాయని తెలిపారు. గోశాల ముందు సదరు రైతులు ఆందోళన చేశారు..సందట్లో సడే మియా లాగా గోశాల నిర్వాహకుడు సూర్యం ఎద్దులను ఇతర ప్రాంతాలకు అమ్ముకుంటూ ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇక ఈ గోశాల లో ఉన్న మూగ జీవుల నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. మూగ జీవులు అస్వస్థతకు గురైతే పట్టించుకునే నాథుడే కరువయ్యారు. వాటికి సమయానికి మేత కూడా అందడం లేదు.. గోవుల సంరక్షణ లో వైఫల్యం కొట్టచినట్లు కనపడుతోంది. గోవుల ఆరోగ్యం విషయంలో నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనబడుతుంది. అస్వస్థతకు గురైన గోవులను నిర్వాహకులు వెటర్నరీ వైద్యులుకు ఎప్పటికప్పుడు చూపించక పోవడంతో మూగ జీవుల పట్ల ఏ మేరకు జాగ్రత్తలు తీసుకుంటున్నారో అర్థమోతోంది...ఇటీవల గోశాలలో ఒక గోవు అస్వస్థకు గురై ప్రాణాలు విడిచే దశలో ఉన్న ఫోటో “సూర్య” కెమెరాకు చిక్కింది. గోశాల నిర్వహణకు దాతలు ఆర్థికంగా సహాయం చేస్తున్నా కూడా నిర్వాహకులు ఇట్టి సహాయాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా సంబధిత అధికారులు స్పందించి శ్రీ ధర్మశాస్త్ర గోశాల లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి భాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఓపెన్' జిమ్ లో 'నో' జిమ్

### - ఊడుతున్న బోల్టులు... నేలకు పడుతున్న పరికరాలు

### - మున్సిపల్ అధికారుల పట్టింపు కరువు

### - ప్రజలకు నిరుపయోగంగా మారుతున్న ఓపెన్ జిమ్

**సూర్య, వేములవాడ**



వేములవాడ, జూలై 6: వేములవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు గత కొన్ని రోజులుగా పాడైపోతున్నా మున్సిపల్ అధికారుల పట్టింపు కరువైంది. పరికరాలు కొన్నింటి బోల్టులు లేక ఊగుతున్నా, మరికొన్ని నేలకే పడిపోయినా... ఇప్పటివరకు వాటిని సరిచేసే ప్రక్రియ ప్రారంభం కాలేదు.
ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే ప్రజలు ఈ పరికరాలను ఉపయోగించి వ్యాయామం చేస్తుంటారు. కానీ పరికరాలు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల వారిని తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. మున్సిపల్ పార్కును సందర్శించేవారు కూడా ఇదే జిమ్‌ను వినియోగిస్తున్నారు. “ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు అశ్రద్ధ వల్ల పాడవుతున్నాయి. కనీసం వాటిని మెయింటెనెన్స్ చేయడంలోనూ విఫలమవుతున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, పడిపోయిన పరికరాలను మరమ్మతు చేసి, మిగతా పరికరాలను సురక్షితంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి ఏరియాలో ప్రతి అడుగు పచ్చదనం

## - సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాాం

## - స్వయంగా 500 మొక్కలు నాటిన తెలంగాణ ట్రీ మ్యాన్ బలరాం

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి ప్రాంతం ఒకప్పుడు బొగ్గు కుప్పలతో నిండి ఉండేదని కానీ ఇప్పుడు ప్రతి అడుగు పచ్చదనం చేయాలనే ఒక సంకల్పంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇక్కడి సింగరేణి రామగుండం ఏరియా-1 లోని ఫిల్టర్ బెడ్ వద్ద బలరామ్ స్వయంగా 500 మొక్కలు నాటి అందరికీ స్ఫూర్తినిచ్చారు. తెలంగాణ ట్రీ మ్యాన్ గా పేరు తెచ్చుకున్న బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలో 19,570 మొక్కలను స్వయంగా నాటగా అవి నేడు వనాలుగా మారాయి. ఈ సందర్భంగా సిఅండ్ఎండి బలరాం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే విషయాన్ని మరిచిపోకూడదని, ప్రతి అడుగు పచ్చదనం చేసేలా ప్రతి ఒక్కరూ తమకు అనుకూలంగా ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాల్లో కనీసం మూడు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. భావితరాలకు, మన వారసులకు మనం ఆస్తులు



ఇవ్వాల్సిన అవసరం లేదని, మొక్కలను పెంచి వారికి అందిస్తే అదే గొప్ప ఆస్తి అని, భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం అందించడంలో అవి సహాయపడతాయని చెప్పుకొచ్చారు. సింగరేణి కాలరీస్ ద్వారా ఇప్పటికే 14 వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలు నాటడం జరిగిందని, అవి నేడు పెద్ద వనాలుగా పెరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల కాలంలో సింగరేణి ప్రాంతాలు ఇతర ప్రాంతాల కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి ఉంటున్నాయని, ఇది కేవలం మొక్కలు నాటడం ద్వారా మాత్రమే సాధ్యపడిందన్నారు. కొత్త గనులు ప్రారంభిస్తున్నప్పుడు, రోడ్ల విస్తరణ సందర్భంగా అక్కడ ఉన్న వృక్షాలను తొలగించాల్సి వచ్చినప్పుడు వాటిని నరికి వేయకుండా వాటిని ట్రాన్స్ లోకేషన్ పద్ధతిలో వేరేచోటికి తీసుకెళ్లి తిరిగి నాటడం జరిగిందని సీఅండ్ఎండి చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటుతూ వస్తున్నానని, తాను నాటిన మొక్కలు 40 మినీ వనాలుగా పెరగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని, ఇప్పటికే సుమారు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందని, అన్ని ఏరియాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలని ఆయన కోరారు. రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధ్యక్షులు బి.మల్లేష్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ , ఏరియా ఉన్నతాధికారులు, ఆయా బొగ్గు గనుల ఏజెంట్ లు, మేనేజర్లు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

## - వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన జేపీసీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో ఈ నెల 09 వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మెలో కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలనీ జేఏసీ కన్వీనర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఎఐటియుసి సెక్రటరీ జూపాక రామచందర్ , సీఐటియు బ్రాంచ్ సెక్రెటరీ కొమురయ్య, టిజీబీకేస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య లు పిలుపునిచ్చారు. సెంటినరీ కాలనీ లోని ఐఎన్టియుసి కార్యక్రమంలో సింగరేణి కార్మిక యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 09 వ తేదీన నిర్వహించబోయే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయడంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేసి వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. అనంతరం జేఏసీ కన్వీనర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఎఐటియుసి సెక్రటరీ జూపాక రామచందర్ , సీఐటీయు బ్రాంచ్ సెక్రెటరీ కొమురయ్య, టిజీబీకేస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు మరియు నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయడమే ప్రధాన డిమాండ్ అని తెలిపారు. అలాగే స్వంత ఇంటి పథకం, పెర్క్ పై విధిస్తున్న ఇన్కమ్ టాక్స్ ను తిరిగి కార్మికులకు యాజమాన్యం చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26000/- ఉంటూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, బొగ్గు తీసే పనుల్లో పర్మినెంట్ కార్మికులనే నియమించాలని అన్నారు. నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయాలని, కొంత బొగ్గు గనుల వేలం పాట కాకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని, కార్మికులందరికీ నెలకు కనీస పెన్షన్ రూ.9000 ఇవ్వాలని, పాత పెన్షన్ ని పునరుద్ధరించాలని సింగరేణి కార్మిక యూనియన్ జేఏసీ తరఫున కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ యూనియన్ నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**సూర్య మల్యాల**



జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు సందర్భంగా, ఆదివారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 జులై 1901 కలకత్తాలో జన్మించిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు. గొప్ప దేశభక్తి, దూర దృష్టి గల నాయకుడు, విద్యా వేత్త, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం జీవించారు దేశం కోసం మరణించారు దేశం కోసం అమరులయ్యారని గుర్తు చేసుకున్నారు. ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు అనే చట్టాన్ని తిరస్కరించాలని అఖండ భారత దేశం కోసం 1953 జూన్ 23న తన జీవితాన్ని అర్పించిన వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సంఘని రవి.బిజెపి ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బొట్ల ప్రసాద్. కటకం లత. డబ్బు గోవర్ధన్ రెడ్డి. నక్క ఆనందం. జనగం రాములు. రుత్త కిషన్. బండారి రాజు. ముత్యాల మధు. కటకం హర్షవర్ధన్. నల్ల జీవన్ రెడ్డి. జిల్లాల రమేష్. మేదరి ప్రభాకర్. ముద్దమల్ల స్వామి. డానియల్. దేవరాజ్ . నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**సూర్య మల్యాల**



బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుకల సందర్భంగా మల్యాల ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నలువాల సంజీవ్ ముత్తంపేట మాజీ సర్పంచ్ బత్తి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు శనిగరపు తిరుపతి మారంపల్లి గంగాధర్ బి.వి రమణ అంబేద్కర్ మాజీ మండల అధ్యక్షులు మల్యాల ఈశ్వర్ కొండగట్టు ఆలయ మాజీ డైరెక్టర్ కొంక నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పండుగ వేడుకలు

## - కిటకిటలాడిన దేవాలయాలు

**సూర్య, హుజురాబాద్**

హిందువులు సాంప్రదాయ బద్ధంగా తొలి ఏకాదశి పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పండుగలు పురస్కరించుకుని పట్టణంలోని పలు వైష్ణవ దేవాలయాలకు భక్తులు తరలిరావడంతో దేవాలయాలు కిటకిటలాడాయి. తొలి ఏకాదశి పండుగ హిందువులకు ఈ ఏడాదిలో వచ్చే మొదటి పండుగ. ప్రతి ఒక్కరు ధనిక, బీద అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంట్లో జరుపుకునే పండగ తొలి ఏకాదశి. పండుగను పురస్కరించుకొని మహిళలు తమ ఇళ్ళల్లో శుభ్రం చేసుకుని అనంతరం దేవత విగ్రహాలను శుభ్రం చేసి చక్కగా అలంకరింప చేస్తారు. ప్రత్యేక పూజలు అనంతరం పిండి వంటలు చేసుకుంటారు. తొలి ఏకాదశి పండుగ రోజున దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. పండగ రోజు ఏదో ఒక కొత్త ధనంతో ఉండాలని సంకల్పంతో కొత్త కుండను కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్తారు. విష్ణుమూర్తికి ఇష్టమైన ఈరోజు ను పురస్కరించుకొని చాలా మంది ఉపవాసాలు ఉంటారు.

# ఐఎన్టియుసి కృషితో క్వార్టర్స్ కి పెయింటింగ్ కోసం రూ.20 లక్షలు మంజూరు

## - ఆర్జీ-3 ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లోని అన్ని క్వార్టర్స్ కి పెయింటింగ్ కోసం ఐఎన్టియుసి కృషితో రూ.20 లక్షలు మంజూరు అయినట్లు ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి తెలిపారు. ఆర్జీ-3 ఏరియాలోని అన్ని క్వార్టర్స్ కి పెయింటింగ్ కోసం వివిధ మీటింగ్ లలో చర్చించి, పలుమార్లు యాజమాన్యానికి విన్నవించగా పెయింటింగ్ వేయడానికి రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని, దీంతో కార్మికుల కాలనీలలో ఉల్లాసవసవంతమైన వాతావరణం ఏర్పాటు అవుతుందన్నారు. ఇవే కాకుండా కార్మికుల క్వార్టర్స్ లో ఉన్న మిగతా సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ పక్షాన కూడా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పెయింటింగ్ కోసం నిధుల మంజూరుకు సహకరించిన ఆర్జీ-3 ఏరియా జిఎం నరేంద్ర సుధాకర్ రావుకు ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన సంఘసంస్కర్త ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ఎలాగుర్తి రవీందర్, రాష్ట్ర నాయకులు కొత్తూరి స్వామి, మాజీ వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, అధికార ప్రతినిధి నేరెళ్ల మహేష్ భోగ రాకేష్ పెంట మల్లేశం కొత్తూరి అంజన్ కుమార్ సిలువెరి శ్రీనివాస్ లింగంపల్లి శంకర్ అక్కనపల్లి మహిపాల్ కిరణ్ పర్లపల్లి శ్రావణ్ కొత్తూరు సతీష్ అక్కనపల్లి అంజయ్య కొత్తూరి ఇసాక్ సురుగు ఆశయ్య జెలి కొత్తూరి ఈరయ్య రామంచ శ్రావణ్ చిర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కిన్నెర రమేష్ గత పది రోజుల క్రితం మరణించాడు. ఆ విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు ఆదివారం తన దశ దిన కర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసి, వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ దాతలు సహకరించి ఇలాంటి నిరుపేద కుటుంబాలకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడు బండారి సందీప్, సభ్యులు గంధం సుమన్, గంధం ప్రశాంత్, షాబొద్దీన్, పూదరి సమ్మయ్య, కిన్నెర మల్లేష్, గంధం బాలస్వామి, ముమ్మాడి సాంబమూర్తి, ముమ్మాడి రాజేష్, పర్థం రాము, గంధం సోను, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గంగనాల ఆయకట్టు నీటి విడుదల

**- రెండు మండలాలకు అందనున్న సాగునీరు - వరి పంట సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు**

**సూర్య ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గోదావరి నది తీరంపైన ఉన్న గంగనాల ఆయకట్టు నీటిని అదివారం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో విడుదల చేశారు. ముందుగా గోదావరి అమ్మకు తెప్ప తిసి మెక్కులు చెల్లించి పుజలు నిర్వహించారు. అనంతరం గేట్ సహాయంతో గ్రామ ప్రజాప్రతినిధులు,అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొని ఆయకట్టుకు కాలువ ధ్వార నీటిని విడుదల చేశారు. గంగనాల ఆయకట్టు క్రింద ఇబ్రహీంపట్నం మండలంలో వేములకుర్తి,యామాపూర్, ఫకీర్ కొండాపూర్, మల్లాపూర్ మండలం లో నడికుట, మొగిలిపేట్, ఓబులపూర్, సంగెం శ్రీరాంపూర్, దాంరాజ్ పల్లి గ్రామల ఆయకట్టుకు నీరుఅందుతోంది. దీంతో దాదాపు 4 వేల ఎకరాల కు సాగునీరు అందుతోంది.రైతులు అయకట్టు క్రింద వానకాలం, వేసవికాలలోఅయకట్టు లో రైతులు పంటలు



సాగు చేసుకుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ గుమ్మల గంగన్న, యమాపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న, నాయకులు దేశెట్టి రాజరెడ్డి, నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం, అసతి పెద్ద రాజం, అభివృద్ధి కమిటీ ఉపధ్యక్షుడు దుంపెట మహేష్ ,కోశాధికారి పుప్పాల అశోక్,రెటర్ సందుపట్ల వేణుగోపాల్,అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు కల్లెడ నరేంధర్ ,బెజ్జరపు శ్రీనివాస్, అరె మల్లయ్య, లంక సురేష్, అక్కపెల్లి రాజేంధర్, మాలేపు రాకేష్, గోడిసెల వెంకటేష్, రెడ్డవేన రాజశేఖర్, బస రాజమల్లు,పట్నం రాములు,అల్లెపు చిన్న నర్సయ్య,ఇజాపు రాజగంగారాం,లష్కర్ తోకల ,గణేష్ ,తోకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సేన ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ స్వతంత్ర పోరాటంలో అణగారిన వర్గాల నుండి ప్రాతినిథ్యం వహిస్తూ స్వరాజ్య స్వతంత్రంలో అలుపెరుగని పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని గుర్తుచేశారు. అణగారిన వర్గంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ మాజీ ఉప ప్రధానిగా ఎదిగిన విధానం నేటి యువతకు ఆదర్శమని, ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేయాలని వర్ధంతి సందర్భంగా కోరారు. సమ సమాజ నిర్మాణం కొరకు నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నేదురి శ్రీకాంత్, లక్కే దినాకర్, మల్లారం హరీష్, అలువాల రాము, మల్లారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద వేములవాడ మండల అధ్యక్షులు జింక శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్లా జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత స్వతంత్ర పోరాటంలో తన వంతు పాత్రను పోషిస్తూ, అరగారిన వర్గాల పక్షాన నిలబడుతూ ఎనలేని సేవలందించాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు నేటి సమాజం ముందుకు రావాలన్నారు. మండల అధ్యక్షుడు జింక శ్రీనివాస్ మాట్లాడుతూ ఊరుకు అవతల జీవించే వర్గంలో పుట్టిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ తన ప్రతిభతో దేశానికి ఉప ప్రధానిగా ఎదిగి అన్న గారిని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వన్ని ఒప్పించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కే చెందిందన్నారు. నేటి సమాజం బాబు జగ్జీవన్ రాములు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ, జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్ష్యపతి మాదిగ, ఎంఎస్పి అధ్యక్షులు కానపురం లక్ష్మణ్ మాదిగా, సీనియర్ నాయకులు గసికంటి ప్రభాకర్ మాదిగ, తాళ్లపల్లి ప్రభాకర్, గుడిసె మనోజ్, జింక శ్రీధర్ మాదిగ, సామల్ల ప్రతాప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**- ఎంఆర్పీఎస్ వేములవాడ మండలం అధ్యక్షులు జింక శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ:**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ వేములవాడ మండలం అధ్యక్షులు జింక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవం, మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద నిర్మించుకున్న ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను పాల్గొనవలసిందిగా ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వేములవాడ మండల అధ్యక్షుడు జింక శ్రీనివాస్ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించడం కోసం గత 30 సంవత్సరాల నుంచి మంద కృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగా ఎస్సీ సామాజిక వర్గంలో ఏబిసి వర్గీకరణ సాధించుకున్నామని అణగారిన వర్గాలను అన్ని రంగాల్లో రాణించే విధంగా మందకృష్ణ మాదిగ చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. వేములవాడ మండలంలోని మాదిగ కుల బాంధవులందరూ జూలై 7న పట్టణంలోని తెలంగాణ చౌకు వద్ద ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ, జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్ష్యపతి మాదిగ, ఎంఎస్పి అధ్యక్షులు కానపురం లక్ష్మణ్ మాదిగా, సీనియర్ నాయకులు గసికంటి ప్రభాకర్ మాదిగ, తాళ్లపల్లి ప్రభాకర్, గుడిసె మనోజ్, జింక శ్రీధర్ మాదిగ, సామల్ల ప్రతాప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రకాశ ముఖర్జీ జయంతి వేడుకలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ హాజరై, శ్యామప్రసాద్ ముఖర్జీకి నివాళి అర్పించారు. ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను పార్టీ శ్రేణులకు వివరించారు. రాబోయే కాలంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి వివేక్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కోల కృష్ణస్వామి, కట్కం శ్రీనివాస్, రేగుల శ్రీకాంత్, నామాల శేఖర్, గుడిసె మనోజ్ కుమార్, బిల్ల కృష్ణ, పిన్నింటి హన్మండ్లు, నేరేళ్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భీరన్న బోనాలు

**- మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**సూర్య, హుజురాబాద్:**

తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలో సిర్సపల్లి క్రాస్ రోడ్ లో గల భీరన్న దేవాలయంలో ఆదివారం యాదవ కులస్తులు భీరన్న దేవుడికి బోనాలు సమర్పించారు. తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని యాదవులు పట్టణంలోని యాదవ నగర్ నుండి సిర్సపల్లి క్రాస్ రోడ్డులో గల భీరన్న దేవాలయంకు మహిళలు తలపై బోనాలు పెట్టుకుని డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా తరలి వెళ్లారు. అనంతరం భీరన్న దేవుడికి సాంప్రదాయం ప్రకారం బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించి ఈ సందర్భంగా తమ కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బత్తుల రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి భాషబోయిన చిన్న రవి, కార్యవర్గ సభ్యులు సింగరేణి రవి, గంద్రకోట సారయ్య, గాదం స్వరూప, మక్కపల్లి కుమార్ స్వామి, భాషబోయిన చిన్న శ్రీనివాస్, భాషబోయిన రవి, ఓదెలు, రవి, మొండయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలకత్తాలో జన్మించిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గొప్ప దేశభక్తి, దూర దృష్టి గల నాయకుడని, విద్యా వేత్త, స్ఫూర్తి ప్రదాత, దేశం కోసం జీవించారని, దేశం కోసం మరణించిన గొప్ప నాయకుడని అన్నారు. ఆయన జీవించి ఉన్నంతకాలం సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, కో కన్వీనర్ బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్, నాయకులు యాంసాని శశిధర్, తిప్పబత్తిని రాజు, అంకటి వాసు, సబ్బని రమేష్, మొలుగురి నాగరాజు, ఇలాసాగరం వీరస్వామి, గంట సంపత్, కొండల్ రెడ్డి, చత్తర్ సింగ్, అపర్ణ, శివ కృష్ణ, నగేష్, రాము, అనిల్ పాల్గొన్నారు.

## కేటీఆర్ ను నమ్మే స్థితిలో ఎవరు లేరు.. కేకే మహేందర్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**

కేటీఆర్ ఎప్పటికీ ఓ పరాన్న జీవి మాత్రమేనని, కేటీఆర్ మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని మొన్నటి ఎన్నికల్లోనే ఆ పార్టీని బొంద పెట్టారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు.సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ మతిభ్రమించి రాష్ట్ర ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ప్రజలు పొందబెట్టారని ఆ బొంద నుంచి ఇంక కోలుకునే పరిస్థితి లేదు కనుక కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆరోపించారు.నాలుగు స్తంభాలాటలో టిఆర్ఎస్ పార్టీ నలిగిపోతుందని కేటీఆర్,కెసిఆర్,హరీష్ రావు,కవితల మధ్య వర్గ పోరు సాగుతుందని అన్నారు.పది సంవత్సరాలు అవినీతిలో కూరుకుపోయిన తెలంగాణ రాష్ట్రాన్ని మెల్లమెల్లగా అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజల నుండి చిత్కారం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకులూరి బాలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,ఆడపు చంద్రకళ, కత్తెర దేవదాస్,ఏళ్లే లక్ష్మీనారాయణ,గోనె ఎల్లప్ప,బొప్ప దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ వైద్యం - గుడ్డి వైద్యం

## - వందల సంఖ్యలలో మెడికల్ కౌన్సిల్ కి ఫిర్యాదులు - టీజీ ఎంసి తనిఖీలలో వెలుగులోకి...

**సూర్య కరీంనగర్**



తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్, చైర్మన్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో టీజీ ఎంసీ బృందాలు నకిలీ వైద్యుల క్లినిక్ లపై తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా తిమ్మాపూర్ మండలంలో తనిఖీలు మొదలుపెట్టిన టీజీ ఎంసీ మెంబర్ డాక్టర్ యగ్గన్న శ్రీనివాస్ పోరండ్ల గ్రామంలోని అర్హత లేకుండా డాక్టర్ గా చలామణి అవుతూ అనుమతి లేకుండా ఏ రకమైన బోర్డు కూడా లేకుండా నిర్వహిస్తున్న అల్లోపతి క్లినిక్ ని గుర్తించారు. ఈ అనుమతి లేని క్లినిక్ లో ఒక బెడ్, స్టెథోస్కోప్, బీపీ ఆపరేట్ తో ఔట్ పేషెంట్ కన్సల్టేషన్స్ నిర్వహిస్తున్న రవీందర్ రెడ్డి అనే నకిలీ వైద్యుడు రోగులకు యాంటీబయాటిక్ ఇంజెక్షన్ లు, స్టెరాయిడ్ ఇంజెక్షన్ లు,పెయిన్ కిల్లర్ ఇంజెక్షన్ లు ఇస్తున్నట్లు గుర్తించారు. ఆపరేషన్ ల లో వాడే సర్జికల్ టూల్స్ కూడా లభ్యమయినాయి. నకిలీ వైద్యుల గుడ్డి వైద్యం ప్రోత్సహిస్తున్న మెడికల్ షాప్ లపై చర్యలు: అనుబంధంగా ఉన్న మెడికల్ షాప్ ని కూడా గుర్తించారు.లైసెన్స్ కోసం పేరుకు మాత్రమే ఒక ఫార్మసిస్ట్ పేరుతో మెడికల్ షాప్ పర్మిషన్ తీసుకుని ఫార్మసిస్ట్ లేకుండా విత్ఔట్ ప్రిస్క్రిప్షన్ మందులు ఇస్తున్నట్లు గుర్తించారు. విస్తుపోయే విషయమేంటంటే, తరచుగా టీజీ ఎంసీ బృందాల తనిఖీలలో నకిలీ వైద్యుల క్లినిక్ లకు అనుబంధం గా ఉన్న మెడికల్ షాప్ లు ఇలా ఫార్మసిస్ట్ లేకుండా నిర్వహిస్తున్నట్లు నకిలీ వైద్యులు ఒక పేపర్ పైన రాసిన మందులను ఇస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. రిజిస్టర్డ్ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇలా మందులు ఇవ్వడం చట్ట ప్రకారం నేరం.ఇలా గుడ్డిగా మందులు వాడడం ప్రజల ప్రాణాలకు హానికరం అని ఇలాంటి గుడి వైద్యం ప్రోత్సహిస్తున్న మెడికల్ షాపు ల పై కఠినమైన చర్యలు తీసుకునేలా వివరాలను డ్రగ్ కంట్రోల్ అథారిటీ కి కంప్లైంట్ ఇస్తున్నామని తనిఖీలు నిర్వహించిన టీజీ ఎంసి మెంబర్ డాక్టర్ యగ్గన్న శ్రీనివాస్ హెచ్చరించారు.

## అష్టదశ మహా పురాణాలు మనదైనాందీన జీవన వివాదానికి మార్గదర్శకాలు

### - ఈర్ష, అసూయ, అహం, ద్వేషాలను త్యజించాలి
### - బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరిశర్మ

**సూర్య కోరుట్ల రూరల్**

మనిషి తనలోని ఈర్ష, అసూయ, అహం, ద్వేషాలను విడిచిపెడితే పరిపూర్ణ ఆనందం లభిస్తుందని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో 'శ్రీ నారద మహా పురాణ సప్తాహం' 2వ రోజు శనివారం వైభవంగా జరిగింది. సమితి అధ్యక్షులు మంచాల జగన్, కోశాధికారి రేగుంట రాజారాం దంపతులు గురువందన కార్యక్రమం నిర్వహించారు. ప్రవచనంలో భాగంగా వ్యాసుల వారు రచించిన అష్టాదశ మహా పురాణాలు మన దైనందిన జీవన విధానానికి మార్గదర్శకాలని మహేశ్వరశర్మ అన్నారు. ఈర్ష, అసూయ, అహంకారం, ద్వేషం అనే గుణాలు కలిగి ఉన్నవారు శత్రువులను పెంచుకుంటారని నారద పురాణంలో చెప్పబడిందన్నారు. ఈ గుణాలు కలిగిన వ్యక్తులు బంధు, మిత్రులకే కాకుండా చివరికి భార్య, బిడ్డలకు కూడా శత్రువుగా మారుతారని పేర్కొన్నారు. ఈ గుణాలను అదుపు చేసుకొని, జయించిన వ్యక్తి అందరి చేత ప్రేమించబడి గౌరవప్రదంగా జీవిస్తాడని వేదవ్యాస భగవానులు చక్కగా వివరించారని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, నిర్వహణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, నిర్వాహకులు శక్కరి వెంకటేశ్వర్, భోగ శ్రీధర్, మేడి లక్ష్మీకాంతం, ఎలిమి శంకర్, కంటాల రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర దేవాలయంలో తొలి ఏకాదశి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి వేడుకలు ఆదివారం ప్రత్యేక అభిషేకం,అర్చనలతో ఘనంగా నిర్వహించారు. తొలి ఏకాదశి పండగ పురస్కరించుకొని భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహ చారి,ఈవో ఎం. విక్రమ్,జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య,ఆలయ ధర్మకర్తలు నేతి శ్రీనివాస్,కటుకం దివాకర్,చిలువేరి విజయ్,గోడకె రాములు,కోట గంగాధర్,శ్రీమతి చిట్యాల పద్మ భక్తులు పాల్గొన్నారు.





## ఘనంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు.

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక పట్టణ,గ్రామ నాయకులు హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పెరునా ప్రత్యేక పూజాలు నిర్వహించి,ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలతో ప్రజా సేవలో విలసిల్లని ఆకాంక్షించారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద ఎమ్మెల్యే అభిమానులు కాంగ్రెస్ మద్దతు దారులు అయన చిత్ర పటం ముందు కేకు కట్ చేసి,స్వీట్ పంపిణీ చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అని,డాక్టర్ గా అనేక సేవలు చేసిన అయన ఎమ్మెల్యే రెండు పర్యాయాలు ప్రజల మద్దుతుతో ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే సంజయ్ జన్మదిన వేడుక రాయికల్ మండల ప్రలందరికి గొప్ప సువర్ణ అవకాశంగా భావిస్తున్నామని,ఆయన గూర్చి చెప్పాలంటే ముందు సామాజికంగా కంటి వైద్య నిపుణులుగా యాభై వెయ్యిలకు పైగా ఆపరేషన్ లు చేసిన గొప్ప వ్యక్తి ,పదివి లేనప్పుడు గాని దాదాపు నియోజక వర్గానికి ఒక్క వంద యాభై కోట్ల నిధులు తెచ్చిన గొప్పవ్యక్తి అని,గతంలో ఏ ఎమ్మెల్యే కూడ ఇంత బారి నిధులు తేలేదని ఇక్కడి ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తు అయన దగ్గర ఎప్పుడు వెళ్లిన అభివృద్ధి గూర్చే మాట్లాడుతారని ఎక్కడ ఏసమస్యలు ఉన్నాయని తెలుసుకొని వాటి పరిష్కకారానికి పాటుపడుతారని అన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేసెంట్స్ కు పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, నాయకులు కొండపల్లి రవిందర్ రావు,కోల శ్రీనివాస్,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ పురపాలక వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే రాజారెడ్డి,నాయకులు రవిందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు సుదర్శన్ ,బత్తిని రాజేశం ,జక్కుల చంద్రశేఖర్ అనుపురం శ్రీనివాస్ గౌడ్,ముత్తన్న,నాయకులూ మోహన్,నర్సయ్య,జనగోపి,దొబ్బెల వేణు,ఇర్ఫాన్, వేణు,తిరుపతి గౌడ్,మహేందర్ బాబు,శ్రీనివాస్ గౌడ్, ,అచ్చుత్య రావు,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మ దిన వేడుకలు

**సూర్య,రాయికల్**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా రాయికల్ మండల ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటిక్యాల గ్రామంలో నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే బర్త్ డే కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు చెలిమెల మల్లేశం,ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్,గౌరవ అధ్యక్షులు కటకం శ్రీనివాస్,గౌరవ సలహాదారులు పిప్పోజి మహేందర్ బాబు,కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి అనిల్,కాయతి సంజీవ్,జంగిలి నరేష్, ఎదురుగట్ల రవి, వట్టిమల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై కలిసికట్టుగా ముందుకు సాగాలి

### - ప్రజాసంఘాల జేపసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

**సూర్య కోరుట్ల టౌన్**



భారత మాజీ ఉప ప్రధాని,సమాతావాది స్వర్గీయ డా.బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై దేశ పౌరులుగా ప్రజలందరు ఏకమై కలిసి కట్టుగా ముందుకు సాగాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు.ఆదివారం కోరుట్లలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మున్సిపల్, విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పేట భాస్కర్ సంఘ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాలకు శ్రమజీవులకు కార్మికుల పక్షాన అనేక సంస్కరణలు తెచ్చిన ఆద్యుడు భారత పార్లమెంట్ లో నలభై ఎండ్ల పాటు వివిధ మంత్రి పదవులు చేయడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా ఎనలేని సేవలు చేసిన బాబు జగ్జీవన్ రామ్ కు దేశ అత్యున్నత అవార్డు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.అంతటి మహనీయుని పేరిట కోరుట్ల పట్టణంలో నిర్మాణం అవుతున్న పార్క్ పనులు మద్యలోనే అగిపోవడం బాధకరమని ఇకనైనా వెంటనే సంబందిత కాంట్రాక్టర్లని పిలిచి పనులు పూర్తి చేయించాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ ను పేట భాస్కర్ కోరారు.ఈకార్యక్రమంలో విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిట్యాల లచ్చయ్య,మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ నాయకులు బెక్కెం అశోక్,బొల్లె గంగాధర్,పసుల చిన్నయ్య,సామల్ల దశరథం,శనిగారపు రాజేశ్వర్, చిట్యాల అశోక్,రాంబాబు,రవి, సంజీవ్,రూపెష్,రాజు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామం పరిసర గ్రామ రైతులు, ప్రజలు విద్యుత్ కొరతతో ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో ఆ గ్రామాల ప్రజల కోరికమేరకు 33/11 %ఎజు% విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరి చేయించిన గౌరవ చొప్పదండి శాసన సభ సభ్యులు మేడిపల్లి సత్యం గారికి కి కోనాపూర్ గ్రామ ప్రజలు మరియు రైతులు పాలాభిషేకం చేసి ఎమ్మెల్యే గారికి కి ధన్యవాదలు తెలియజేస్తున్నామని, ఎన్నో రోజులు నుండి విద్యుత్ సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, మా కష్టాలను అర్థం చేసుకొని, మాకు సబ్స్టేషన్ సాంక్షన్ చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామని ఈ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ ప్రజలు రైతులు మరియు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తోకల శ్రవణ్,దుమలనర్సయ్య, అవురగొండవిజయ్,పులి అంజయ్య, సంతోష్ అడ్వకేట్ కలిమి తిరుపతి దుర్గయ్య, పులి శ్రీనివాస్, గండి రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు.

**సూర్య పెద్దపల్లి ప్రతినిథి**

ఏకలవ్య జయంతి వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు మానుపాటి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏకలవ్య చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విలువ గల గురువు, శిష్యుల బంధాన్ని ఆనాటి కాలంలో తెలియపర్చిన వ్యక్తి ఏకలవ్యుడని కొనియాడారు. తెలంగాణలో నివసిస్తున్న 6 లక్షల ఎరుకల ప్రజల కోసం ప్రభుత్వమే అధికారకంగా జయంతి నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వమే స్థలం కేటయించి ఎకలవ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మహిళా జిల్లా అధ్యక్షురాలు లోకిని శారద, నాయకులు మానుపాటి సంపత్, రేవెల్లి శీనయ్య, రేవెల్లి సుమన్, మానుపాటి ఆంజనేయులు, మానుపాటి వెంకటేష్, అల్లెపు ఆంజనేయులు, లోకిని సది, రేవెల్లి సమ్మవ్వ, తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

**సూర్య- నవీపేట్**

సాధారణంగా హిందువులు తిథులలో ఏకాదశిని విశిష్టమైనదిగా భావిస్తారు. ఒక సంవత్సరంలో 24 ఏకాదశులు వస్తాయి. అందులో ఆషాడమాసం శుద్ధ ఏకాదశి అత్యంత పవిత్రమైనది. ఆషాడమాసంలో వచ్చే తొలి ఏకాదశిని పురస్కరించుకొని యంచ గ్రామంలో గోదావరి నది తీరాన గుట్టపై వెలసిన పాండురంగ విఠలేశ్వర ఆలయనికి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ ఆలయం నుండి ఊరేగింపుగా కాలినడకన గుట్ట పైకి చేరుకొని విఠలేశ్వర స్వామికి నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి



కావడంతో నిజామాబాద్, నిర్మల్, మహారాష్ట్ర ప్రాంతాల నుండి ఉదయాన్నే భక్తులు భారీగా ఆలయానికి తరలి రావడంతో విఠలేశ్వర స్వామి ఆలయం కిటకిటలాడుతూ కనిపించింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన రోజు కావున ఈరోజు భక్తులు ఉపవాసం ఉండి విష్ణుమూర్తి రూపంలో ఉన్న పాండురంగ స్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే మోక్షం లభిస్తుందని నమ్ముతారని. తొలి ఏకాదశి ఉపవాస దీక్ష చేసేవారు సోమవారం ద్వాదశి కావడంతో గుట్టపై వెలిసిన పాండురంగ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కావున ఉపవాస దీక్ష చేస్తున్నవారు ఇక్కడికి వచ్చి విరమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సాయిలు, ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజేశ్వర్, సొసైటీ డైరెక్టర్ ధర్మాజీ, మాజీ సర్పంచులు లింగారెడ్డి, ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**సూర్య- నసురుల్లాబాద్**



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని నాచుపల్లి గ్రామంలో ని తెలంగాణ మినీ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేర యువ భారత్ ,సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మై భారత్ వాలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ అఖండ భరతభూమి కోసం ప్రాణాలర్పించిన మహా నేత శ్యాంప్ర శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా బాలికలకు చిత్రలేఖన పోటీలు, క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రియ దర్శిని,కల్యాణి,సునీత తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన శైలెందర్

**సూర్య బాల్కొండ**




బాల్కొండ ఎస్సైగా కే శైలేందర్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు, ఇక్కడ విధులు నిరహించిన ఎస్సై బి నరేష్ ఆదిలాబాద్ హెడ్ క్వార్టర్స్ కు వెళ్లారు, నిజామాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్ నుండి బాల్కొండ ఎస్సై గా పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించలని కోరారు, మండలంలో శాంతి భద్రతలు ఊళ్లంగిస్తే ఉపేక్షిచేది లేదని పేర్కొన్నారు.

## పాటల సీడీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే.

**సూర్య పిట్లం**



మండల కేంద్రంలో ఆదివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు బాలరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పేరు పై రూపొందించిన పాటల సీడీ నీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా నాయకులను సన్మానించిన టిడిపి మండల అధ్యక్షుడు భీమ్రావ్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ బంజారా మండల అధ్యక్షుడు జాదవ్ దేవిదాస్ ను కార్యవర్గ సభ్యులను తెలుగు తెలుగుదేశం పార్టీ లింగంపేట్ మండల అధ్యక్షుడు భీమ్రావ్ ఆదివారం షాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన ఆదివారం మండల కేంద్రంలోని బంజారా కమ్యూనిటీ హాల్లో వారిని కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ జాతి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని వారికి సూచించారు. వీరి వెంట టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.





## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్.**

కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి భవన్ లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుమందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పాషా,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు,ఎంబేరి సత్యనారాయణ,చిట్యాల లక్ష్మణ్,తేడ్డు విజయ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవానీ అమ్మవారికి మక్క కంకులు, నిమ్మకాయల మాలల అలంకరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని మక్క కంకులు, నిమ్మకాయల మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.

## ఐఎన్టియుసి కృషితో క్వార్టర్స్ కి పెయింటింగ్ కోసం రూ.20 లక్షలు మంజూరు

**- ఆర్జీ-3 ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ లోని అన్ని క్వార్టర్స్ కి పెయింటింగ్ కోసం ఐఎన్టియుసి కృషితో రూ.20 లక్షలు మంజూరు అయినట్లు ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి తెలిపారు. ఆర్జీ-3 ఏరియాలోని అన్ని క్వార్టర్స్ కి పెయింటింగ్ కోసం వివిధ మీటింగ్ లలో చర్చించి, పలుమార్లు యాజమాన్యానికి విన్నవించగా పెయింటింగ్ వేయడానికి రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని, దీంతో కార్మికుల కాలనీలలో ఉల్లాసవసవంతమైన వాతావరణం ఏర్పాటు అవుతుందన్నారు.



## ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన కేకే

**సూర్య సిరిసిల్ల టౌన్**

గుండెపోటుతో మృతి చెందిన టీవీ9 విలేఖరి గర్దాస్ ప్రసాద్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు.గుండెపోటుతో మరణం పొందిన టీవీ9 విలేఖరి గర్దాస్ ప్రసాద్ కుటుంబ సభ్యులను కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు.నిలువ నీడలేని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు.దీంతోపాటు కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.

## కుమార్తె వైద్యానికి అప్పులు.. తీర్చలేక తండ్రి సూసైడ్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం వన్ పల్లి చెందిన కుమ్మరి పోచయ్య (65) ఆర్థిక ఇబ్బందులతో తెల్లవారుజామున చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు తెలిపిన వివరాలు.ఆయన కుమార్తె తిరుమల(25) చిన్నతనం నుంచే అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్షల్లో అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురైన అతడు సూసైడ్ చేసుకున్నాడు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.తండ్రికి చితికి నిప్పు పెట్టిన కూతురు తిరుమల

## యువకుడి ఆత్మహత్య

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని మటన్ మార్కెట్ ఏరియాలో ఆదివారం రోహిత్ (24) అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రోహిత్ వేణుగోపాల్-రాణి దంపతుల మొదటి కుమారుడు. బీటెక్ చదువుతున్నట్లు సమాచారం. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉంది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం, రోహిత్ కొంతకాలంగా మానసిక ఒత్తిడితో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా వెలుగు చూడాల్సి ఉంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.

## ఘర్షణకు దారి తీసిన గెట్టు పంచాయితీ

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రానికి చెందిన తిక్క మల్లేష్ ను ఆదివారం అదే గ్రామానికి చెందిన తిక్క రాహుల్,ఆదిత్య లు దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు.పొలం గట్టు వద్దకు దారి లేదని రాహులు శనివారం రోడ్డుకు అడ్డంగా గోతి తీయడంతో మల్లేష్, రాహుల్ లు గొడవ పడ్డారు, మల్లేశ్ ట్రాక్టర్ తో గోతిని పూడ్చడంతో కోపోద్రిక్తుడైన రాహుల్, ఆదిత్య లు మల్లేశ్ పై దాడి చేశారు.దీంతో ఆయనను హాస్పిటల్ కు తరలించి కూతురు ఇచ్చిన పిర్యాదు మేరకు భాదితుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పండుగ వేడుకలు

**- కిటకిటలాడిన దేవాలయాలు**

**సూర్య, హుజురాబాద్**

హిందువులు సాంప్రదాయ బద్ధంగా తొలి ఏకాదశి పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పండుగలు పురస్కరించుకుని పట్టణంలోని పలు వైష్ణవ దేవాలయాలకు భక్తులు తరలిరావడంతో దేవాలయాలు కిటకిటలాడాయి. తొలి ఏకాదశి పండుగ హిందువులకు ఈ ఏడాదిలో వచ్చే మొదటి పండుగ. ప్రతి ఒక్కరు ధనిక, బీద అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంట్లో జరుపుకునే పండగ తొలి ఏకాదశి. పండుగను పురస్కరించుకొని మహిళలు తమ ఇళ్ళల్లో శుభ్రం చేసుకుని అనంతరం దేవత విగ్రహాలను శుభ్రం చేసి చక్కగా అలంకరింప చేస్తారు. ప్రత్యేక పూజలు అనంతరం పిండి వంటలు చేసుకుంటారు. తొలి ఏకాదశి పండుగ రోజున దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. పండగ రోజు ఏదో ఒక కొత్త ధనంతో ఉండాలని సంకల్పంతో కొత్త కుండను కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్తారు. విష్ణుమూర్తికి ఇష్టమైన ఈరోజు ను పురస్కరించుకొని చాలా మంది ఉపవాసాలు ఉంటారు.